
ఆంధ్రజ్యోతి

20 పేజీలు

సిద్దిపేట



ఆదివారం 27 ఆగస్టు 2017



మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రామారెడ్డి

కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టు కింద సిద్దిపేట జిల్లాలో అనంతసాగర్, రంగనాయకసాగర్, కొమురవెల్లి మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ లను నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టుల వల్ల ఎదురయ్యే పర్యావరణ సమస్యల గురించి ప్రజాభిప్రాయాన్ని సేకరించడానికి శనివారం సిద్దిపేటలోని వయోలా గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. జిల్లా కలెక్టర్ వెంకట్రామారెడ్డి ఆధ్వర్యంలో కాలుష్య నియంత్రణ, అటవీశాఖ, వ్యవసాయ శాఖ అధికారుల సమక్షంలో అభిప్రాయాలను సేకరించారు.

నీళ్లు రావాలె..
కరువు పోవాలె

కాళేశ్వరానికి జై కొట్టిన జిల్లా

- ప్రాజెక్టుపై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ
- భారీగా హాజరైన ప్రజలు, అఖిలపక్షాలు, పలు సంఘాల నేతలు
- కట్టాలని మెజార్టీ ప్రజల స్పందన
- వినతి పత్రాలు, అభిప్రాయాలతో మద్దతు
- పరిహారం పెంచాలన్న వేములఘాట్ గ్రామస్థులు
- నిరసన తెలిపిన టీడీపీ, కాంగ్రెస్ నాయకులు
- రాష్ట్రంలోనే అత్యధికంగా 106 మంది అభిప్రాయాలు
- ప్రశాంతంగా కార్యక్రమాన్ని నిర్వహించిన కలెక్టర్ వెంకట్రామారెడ్డి

5



మద్దతుగా చేతులను ఎత్తుతున్న రైతులు, నాయకులు



అక్కన్నపేటలో మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్‌గౌడ్

సీఎం కేసీఆర్‌కు భజన చేస్తున్న గవర్నర్

- రాజ్యాంగ విలువలను కాలరాస్తున్నారు
- రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్న ముఖ్యమంత్రి
- ప్రశ్నించే వారిపై కేసులు పెడుతూ దౌర్జన్యం
- ప్రజలు తిరగబడే రోజు దగ్గర్లోనే ఉంది
- టీపీసీసీ ఉపాధ్యక్షుడు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్

4 లో



సిద్దిపేట పట్టణంలోని ఐదో వార్డులో గణనాథుడికి పూజ నిర్వహిస్తున్న మంత్రి హరీశ్‌రావు

కొలువు తీరిన లంబోదరులు

- జిల్లాలో 1,877 విగ్రహాల ఏర్పాటు
- విద్యుత్ కాంతులతో ఆకట్టుకున్న మండపాలు
- వివిధ రూపాల్లో అలరిస్తున్న గణనాథులు

4 లో

రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

- సీడ్ కార్పొరేషన్ జిల్లా ఇన్‌చార్జి ఎస్‌కే సింగ్

4

మరో జలియన్‌వాలాబాగ్..
వీరబైరాన్‌పల్లి



బురుజు వద్ద కాల్పుల దృశ్య ప్రదర్శన(ఫైల్)

- బైరాన్‌పల్లి నరమేధానికి నేటితో 69 ఏళ్లు పూర్తి
- నిజాం రజాకార్లకు ఎదురునిలిచిన గ్రామరక్షక దళం
- ఒకే రోజు బైరాన్‌పల్లిలో 96, కూటిగల్‌లో 30 మందిని పొట్టనపెట్టుకున్న రజాకార్లు
- నేడు అమరవీరుల సంస్మరణ దినం

20

ఇంటర్వ్యూ



విశ్వమానవ అభివృద్ధికి

చిన్మయ మిషన్ కృషి

● యజ్ఞానందస్వామి, చిన్మయ మిషన్ ఉపాసకుడు

జగదేవ్‌పూర్: విశ్వమానవ అభివృద్ధికి చిన్మయ మిషన్ కృషి చేస్తోందని చిన్మయ మిషన్ ఉపాసకుడు యజ్ఞానందస్వామి పేర్కొన్నారు. చిన్మయ మిషన్ కార్యక్రమాలపై ఆయన ఆంధ్రజ్యోతితో ప్రత్యేకంగా మాట్లాడారు.

చిన్మయ మిషన్ చేపట్టే కార్యక్రమాలు ఏమిటి ?

సనాతన జ్ఞానాన్ని ఇప్పటి టెక్నాలజీతో సమన్వయం చేసి వ్యక్తుల్లో ఉన్న సమగ్రత తెలివిని బయటకు తీసేందకు ప్రయత్నం చేస్తాం. అలాగే సమాజం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందేలా తీర్చిదిద్దుతాం.

మీ ప్రకారం ఆధ్యాత్మిక సాధన అంటే ఏమిటి ?

ఆధ్యాత్మిక సాధన అనేది ప్రతి మనిషి తన నిత్య జీవితంలో చేసే పని దీక్షతో చేయడమే. ఏ రంగంలో ఉన్నవారైనా అక్కడ అంకిత భావంతో పనిచేసి సమష్టి అభివృద్ధికి కృషి చేస్తే సంస్థ పురోగతితో పాటు సమాజాభివృద్ధి సాగుతుంది.

చిన్మయ మిషన్ ద్వారా విద్యాభివృద్ధికి చేపడుతున్న కార్యక్రమాలు ఏమిటి ?

చిన్మయ మిషన్ ద్వారా ఎల్‌కేజీ నుంచి యూనివర్సిటీ వరకు విద్యా సంస్థలున్నాయి. వంద చిన్మయ విద్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, మ్యూజిక్ సెంటర్లు, గురకులాలతో పాటు సివిల్ సర్వీస్ ట్రైనింగ్ సెంటర్లు, యూనివర్సిటీలు కూడా నడిపిస్తున్నాం.

మహిళల అభివృద్ధికి మీ ఆధ్వర్యంలో ఎలాంటి కార్యక్రమాలు చేపడుతున్నారు ?

మహిళల కోసం దేవీ గ్రూపులు ఏర్పాటు చేస్తున్నాం. వాటి ద్వారా మహిళల అభివృద్ధికి తోడ్పడుతున్నాం. అలాగే బాలవిహార్, యువకేంద్రాలు, పెద్దలకు సత్సంగాలను నిర్వహిస్తున్నాం.

చిన్మయ మిషన్ కేంద్రాలు ఎక్కడ ఉన్నాయి ?

ఈ కేంద్రాలు దేశవ్యాప్తంగా ఉన్నాయి. తెలంగాణ రాష్ట్రంలో జగదేవ్‌పూర్, సిద్దిపేటతో పాటు పది కేంద్రాలున్నాయి. హైదరాబాద్‌లో మరో పది కేంద్రాలున్నాయి. వీటి ద్వారా ప్రజల్లో ఆధ్యాత్మికతను పెంచడానికి పాటుపడుతున్నాం. అందరి అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నాం.

మొక్కజొన్న కంకుల సీజన్ వచ్చిందంటే చాలు పిల్లలకు పెద్దలకు ఎంతో సంతోషం. ఇంట్లో ఎన్ని పిండి వంటకాలు ఉన్నప్పటికీ మొక్కజొన్న కుంకులు తింటే వచ్చే మజానే వేరు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్‌లో మొక్కజొన్నలు కోతకు వచ్చేవి. కానీ ఈ సంవత్సరం ముందస్తుగా వచ్చిన వర్షాలతో ఆగస్టులోనే కంకులు చేతికొచ్చాయి. దీంతో ప్రజలు ప్రతిచోట వీటిని ఆనందంగా తింటున్నారు. రుచితో పాటు ఎన్నో పోషకవిలువలు కలిగిన మొక్కజొన్నలపై ప్రత్యేక కథనం.



హుస్నాబాద్‌లో మొక్కజొన్న కంకులను విక్రయిస్తున్న వ్యాపారులు

- గ్రామాల్లో ప్రారంభమైన మొక్కజొన్న కంకుల విక్రయాలు
- ఆరోగ్యానికి ఎంతో మేలు
- మార్కెట్‌లో మంచి డిమాండ్
- తినడానికి ఆసక్తి చూపుతున్న పట్టణవాసులు

మొక్కజొన్నలో..

పోషకాలు మిన్న

హుస్నాబాద్ టౌన్ : మొక్కజొన్న కంకులకు ప్రస్తుతం మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంది. హుస్నాబాద్ పట్టణంలోని కొందరు వ్యాపారులు గ్రామాల్లోని రైతుల వద్దకు వెళ్లి ఎకరం మొక్కజొన్న కంకులను రూ.20 వేల నుంచి రూ. 30 వేల మధ్యన కొంటున్నారు. కంకులు కోసుకొచ్చి హుస్నాబాద్ పట్టణంలో విక్రయిస్తున్నారు. పట్టణానికి చెందిన మారుపాక తిరుపతి, గందె బాలయ్య, మారుపాక కనుకయ్య, అసరవేని శ్రీనివాస్, అసరవేణి చిరంజీవి, చొప్పరి సందిప్ తదితరులు ఇలాగే కంకుల వ్యాపారం సాగిస్తున్నారు. పట్టణ వాసులు కంకులను కొనుగోలు చేసుకుని పిండి వంటలను తయారు చేసుకుంటున్నారు. ఇక మరికొందరు చిన్న వ్యాపారులు పట్టణంలోకి వివిధ పనుల నిమిత్తం వచ్చే ప్రజలకు కంకులను బొగ్గులపై కాల్చి వేడివేడిగా అందిస్తున్నారు. వీటికీ మంచి డిమాండ్ ఉంది.

మొక్కజొన్నతో ఎన్నో ప్రయోజనాలు

- మొక్కజొన్న బలమైన ఆహార పదార్థం. వీటి గింజలను పచ్చిగా గాని కాల్చుకుని లేదా ఉడుకబెట్టుకొని తిన్నా ఎన్నో ప్రయోజనాలున్నాయి.
- మొక్కజొన్నతో గింజలతో పేలాలు, పాప్‌కార్న్‌ప్లేక్స్ తయారు చేస్తారు. లేత బేబికార్న్ జొన్నకంకులు కూరగా వండుకుంటారు. మొక్కజొన్న పిండితో రొట్టెలు చేసుకోవొచ్చు. మొక్కజొన్న గింజలనుంచి నూనె తీస్తారు. మొక్కజొన్నలను పశువుల దాణ, కోళ్ల దాణాగా కూడా ఉపయోగిస్తారు. బేకింగ్ పౌడర్ల తయారీలో వాడే పిండి పదార్థం రూపంలోను, అనేక రకాల మందుల తయారీల్లోనూ మొక్కజొన్నలను వాడుతుంటారు. విస్కీ తయారీలోనూ వీటిని ఉపయోగిస్తారు. ఇంకా అనేక పారిశ్రామిక ఉత్పత్తుల్లో కూడా మొక్కజొన్న ఉపయోగిస్తుంటారు.
- ఆరోగ్యానికి మొక్కజొన్నలు ఎంతో ఉపయోగపడతాయి. మొక్కజొన్న వేర్లు కాండం నుంచి తీసిన కషాయం ఆరోగ్యానికి ఎంతో మంచిది. కుండి చుట్టు ఉన్న మృదువైన దారాల నుంచి తీసిన కషాయం మధు మేహానికి చాలా మంచిది. ఒకప్పుడు కేవలం మొక్కజొన్న కండిలను కాల్చుకు తినేవారు. వాటి ఉపయోగం పెరగడం వల్ల ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా మొక్కజొన్న ఉత్పత్తి బాగా పెరిగింది. అందుకే ప్రస్తుతం అత్యధికంగా పండే పంటల్లో మొక్కజొన్న నాల్గో స్థానంలో నిలిచింది. డిమాండ్ పెరగడంతో రైతులు కూడా ఎక్కువగా పండిస్తున్నారు.





ఔషధ గుణాలూ మెండు

మొక్కజొన్న లవణాలు విటమిన్లు ఇన్సులిన్ మీద ప్రభావం చూపుతాయి. మధుమేహం ఉన్న వారు వీటిని తినడం మంచిది. రక్తలేమిని తగ్గిస్తూ రక్తం పెరగడానికి దోహదపడుతుంది. జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. మలబద్దకం రాదు. చిన్న పేగుల పనితీరును క్రమబద్ధం చేస్తుంది. కొలెస్ట్రాల్‌ను నియంత్రిస్తుంది. మూత్రపిండాల పనితీరును అభివృద్ధి చేస్తుంది.

మొక్కజొన్నలో ఉండే పోషక విలువలు

పిండి పదార్థాలు	19 గ్రాములు
చక్కెర	3.2 గ్రాములు
పీచు పదార్థాలు	2.7 గ్రాములు
కొవ్వు పదార్థాలు	1.2 గ్రాములు
మాంసకృత్తులు	3.2 గ్రాములు
విటమిన్ ఎ	10.మైక్రో గ్రాం.1 శాతం
థయామీన్ (విటమిన్ బీ1)	0.2 మిల్లీగ్రాం 15 శాతం
నీయాసిన్ (విటమిన్ బీ3)	1.7 మిల్లీ గ్రాం 11శాతం



కార్మికులకు ఈఎస్ఐ వైద్యం దూరం

ఉద్యోగపర్వం

● వరప్రసాద్‌రెడ్డి, టీఆర్ఎస్‌కేవీ జిల్లా అధ్యక్షుడు



మండల పారిశ్రామిక కార్మికులు, వారి కుటుంబాలకు ఈఎస్ఐ వైద్యం అందని ద్రాక్షలా మారింది. జిన్నారం మండలంలో మూడు వందలపైగా పరిశ్రమలు, 65వేల మంది కార్మికులున్నారు. వీరిలో 80శాతం మందికి మాత్రమే ఈఎస్ఐ సౌకర్యం ఉంది. నిత్యం వైద్యం కోసం కార్మికులు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుంది. పారిశ్రామిక వాడల్లో ఎక్కడా చికిత్స కేంద్రం లేకపోవడం బాధాకరం. గతంలో ఉన్న స్థానిక కేంద్రాన్ని ఇతర ప్రాంతానికి మార్చారు. కాగా బొల్లారంలో ఈఎస్ఐ కోసం స్థలం అందుబాటులో ఉంది. కేంద్ర మంత్రి దత్తాత్రేయ స్పందించి స్థానికంగా చికిత్స కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. ఇందు కోసం త్వరలో మంత్రిని కలవడానికి వెళ్తున్నాం.

- జిన్నారం

పూజలకు భాద్రపదం ఎంతో మంచిది

భక్తి

● చెప్పెల హరినాథశర్మ, మర్పడగ క్షేత్ర వ్యవస్థాపకుడు

శ్రావణ మాసం వెళ్లి భాద్రపదం వచ్చింది. భాద్రపదం దేవతా పూజలకు పితృ దేవతల పూజలకు ఎంతో మంచిది. భాద్రపదం చాంద్రమాసం ప్రకారం ఆరో నెల. ఈ మాసంలోని పూర్ణిమ తిథి రోజు చంద్రుడు పూర్వ భాద్ర నక్షత్ర సమీపంలోగాని, ఉత్తరభాద్ర నక్షత్ర సమీపంలోగాని ఉండడం వల్ల ఈ మాసానికి భాద్రపద మాసం అనే పేరు వచ్చింది. ఈ మాసం వర్ష రుతువులో రెండో నెల. భాద్రపద మాసంలోని శుక్ల పక్షం దేవత పూజలకు ప్రత్యేకం. కాగా కృష్ణపక్షం పితృ దేవతల ఆరాధనలకు అత్యంత ప్రీతికరమైన కాలంగా పురాణాలు చెబుతున్నాయి. దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ కొరకు మహావిష్ణువు దశావతారాలు ధరించినట్లు అందరికి తెలిసిన విషయమే. దశావతారాల్లో మూడో అవతారమైన వరాహ అవతారాన్ని ఐదోవదైన వామనావతారాన్ని ఈ మాసంలోనే శ్రీమన్నారాయణుడు ధరించి దుష్ట శిక్షణ గావించారు. అందుకే ఈ మాసంలోనే దశావతర వ్రతం చేయాలనేది శాస్త్ర వచనం. ఈ మాసంలో మహిళలు పలు వ్రతాలు పాటిస్తే మంచి ఫలితం ఉంటుంది. భాద్రపద శుక్లపక్షం తదియ రోజు హరితాళిక వ్రతం లేదా సువర్ణ గౌరీ వ్రతం చేయాలి. శివ పార్వతులను పూజించి పదహారు కుడుములు నైవేద్యంగా సమర్పించాలి. ఉండ్రాళ్ల తద్ది, వినాయకచవితి, పరివర్తన ఏకాదశి, వామన జయంతి, అనంత చతుర్ధశి తదితర పండుగలు ఈ మాసంలోనే వస్తాయి.



- కొండపాక

రోడ్డుప్రమాదంలో మహిళ మృతి


కవిత మృతదేహం

జగదేవ్‌పూర్: మండలంలోని అలిరాజ పేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కవిత(35) అనే మహిళ శుక్రవారం మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని పీర్లపల్లి గ్రామానికి చెందిన కవిత భర్త కిషోర్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై గజ్వేల్‌కు వెళ్తుండగా అలిరాజపేట వద్ద ఎదురుగా వచ్చిన వాహనాన్ని తప్పించబోయి బైక్ అదుపుతప్పి పడిపోవడంతో కవితకు బలమైన గాయాలయ్యాయి. ఆమెను చికిత్స నిమిత్తం గజ్వేల్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. కవితకు ఇద్దరు పిల్లలున్నారు.

నిరుద్యోగ యువతకు 30న ఇంటర్వ్యూలు

సిద్ధిపేట మున్సిపాలిటీ: సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఈ నెల 30న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రమణాచారి తెలిపారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి గాను ఉపాధి కోసం ఎస్సీ కార్పొరేషన్‌లో 65 యూనిట్ల కోసం 385మంది దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకున్నవారు 30న ఉదయం 11 గంటలకు మునిసిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు.

గుండెపోటుతో టీఆర్ఎస్ నాయకుడు మృతి

- కుటుంబాన్ని పరామర్శించిన ఆర్డీసీ చైర్మన్ నర్సారెడ్డి


సాంబయ్య(ఫైల్)

జగదేవ్‌పూర్: టీఆర్ఎస్ జగదేవ్‌పూర్ మండల నాయకుడు కొంతాజీ సాంబయ్య(40) శనివారం గుండెపోటుతో మృతిచెందారు. మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన సాంబయ్య టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేశారు. సాంబయ్యకు భార్య కావేరి, ఇద్దరు పిల్లలున్నారు. అతని కుటుంబాన్ని రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ తూంకుంట నర్సారెడ్డి పరామర్శించారు. ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. జడ్పీటీసీ రాంచంద్రం, పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేశిరెడ్డి నర్సింహారెడ్డి, సర్పంచులు సుధాకర్‌రెడ్డి, రవిగౌడ్, భాగ్యబాల్‌రాజు, మహేందర్, కరుణాకర్, రజితరమేశ్, మల్లయ్య, నవ్యసుమన్, ఎంపీటీసీలు కోటయ్య, మధుసూదన్‌రెడ్డి, నాయకులు గుండ రంగారెడ్డి, యాదవరెడ్డి, జంభుల శ్రీనివాస్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మాసపాక యాదగిరి, ధర్మారం మల్లేశం తదితరులు సాంబయ్య కుటుంబాన్ని పరామర్శించారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

జగదేవ్‌పూర్: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు జగదేవ్‌పూర్ తహసీల్దార్ నాగమణి తెలిపారు. లారీలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా సరఫరా చేస్తున్నారన్న సమాచారం మేరకు జగదేవ్‌పూర్‌లోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద ఏపీ 22యూ 3370 నంబర్ గల లారీని తనిఖీ చేయగా అందులో రేషన్ బియ్యాన్ని గుర్తించామన్నారు. యాదాద్రి జిల్లా కొలనుపాకకు చెందిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారని, లారీని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించామని, బియ్యాన్ని గజ్వేల్‌లోని గోదాంకు పంపిస్తున్నట్లు నాగమణి తెలిపారు.

పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

సిద్ధిపేట క్రైం: ఆర్థిక ఇబ్బందులు తాళలేక జీవితంపై విరక్తిచెందిన వ్యక్తి పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జిల్లా కేంద్రంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా మందపేట మండలం వెలగతోడు గ్రామానికి చెందిన యనమాల రామకృష్ణ అలియాస్ కృష్ణ పనింద్ర(34) రెండేళ్ల క్రితం బతుకుదెరువు కోసం సిద్దిపేటకు వచ్చాడు. పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల రాజరాజేశ్వరి బైక్ జోన్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులు ఎక్కువై జీవితం మీద విరక్తి చెందిన రామకృష్ణ శుక్రవారం రాత్రి లింగారెడ్డిపల్లి శివారులో మెట్టుబండల దగ్గర పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం ఉదయం వన్‌టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహానికి పంచనామా నిర్వహించి, జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. రామకృష్ణకు రెండేళ్ల పాప ఉందన్నారు.

సొరంగం పనుల్లో ప్రమాదవశాత్తు ఒకరి మృతి

- పలువురికి స్వల్ప గాయాలు

తొగుట: మండలం తుక్కపూర్ గ్రామశివారులో మల్లన్న సాగర్ కోసం చేపడుతున్న సొరంగం పనుల్లో శనివారం మధ్యాహ్నం బండలు బ్లాస్ట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కేరళకు చెందిన కంజుమున్ (34)కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 వాహనంలో ఏరియా ఆస్పత్రికి తరలించారు. అతడిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. కంజుమన్ మృతదేహన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. ఇదిలా ఉండగా.. ఈ ప్రమాదంలో మరో ముగ్గురికి స్వల్పగాయాలు అయినట్లు తెలిసింది. ఈ సంఘటనపై తొగుట పోలీసులను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని తెలిపారు.

అమ్మా.. నాన్న ఎక్కడ?

- రోడ్డుప్రమాదంలో తీవ్రగాయాలతో ఆస్పత్రిపాలైన అజయ్
- కుమారుడి పరిస్థితిని చూసి ఆగిన తండ్రి ప్రకాశ్ గుండె
- భర్తను కోల్పోయి, ఆస్పత్రిలో కొడుకు స్థితిని చూసి తల్లడిల్లుతున్న తల్లి
- ఆ ఇంట తీరని విషాదం


ప్రకాశ్(ఫైల్)


అజయ్(ఫైల్)



శిథిలావస్థలో ఉన్న ప్రకాశ్ ఇల్లు, కాలుకు గాయాలతో లేవలేని స్థితిలో ప్రకాశ్ తల్లి

చిన్నకోడూరు: అమ్మా.. నాన్న ఎక్కడ.. నన్ను చూడడానికి రావడం లేదే అని కొడుకు అడుగుతుంటే ఆ తల్లి కన్నీరు మున్నీరవుతోంది. తండ్రి చనిపోయాడనే విషయం తెలియని ఆ బాలుడు ఆసుపత్రిలో బెడ్‌పై ఉండి నాన్నను చూస్తానని, మాట్లాడించండని అడుగుతున్న ప్రశ్నలకు తల్లడిల్లుతోంది. ఒకవైపు ఆసుపత్రిలో క్షతగాత్రుడైన బాలుడు, మరోవైపు ఇంటి యజమాని మృతితో ఆ ఇంట తీరని విషాదాన్ని నింపింది. వివరాల్లోకెళితే... చిన్నకోడూరు మండలం మచాపూర్ గ్రామంలో ఈ నెల 17న ఆదర్శ పాఠశాల విద్యార్థులు బస్సు రాకపోవడంతో ఆటోలో ఇబ్రహీంనగర్‌లోని స్కూల్‌కు బయలుదేరారు.

రామునిపట్ల శివారులోకి రాగానే ఎదురుగా వచ్చిన బైక్‌ను ఆటో ఢీకొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న మాచాపూర్‌కు చెందిన జెర్రిపోతుల అజయ్(14) అనే విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. పక్కటెముకలు విరిగి, ఊపిరితిత్తుల్లో రక్తం గడ్డ కట్టడంతో మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న బాలుడి తల్లిదండ్రులు జెర్రిపోతుల ప్రకాశ్, బాబాయి బోరున విలపిస్తూ హైదరాబాద్‌కు బయలుదేరారు. ఐదు రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కుమారుడిని చూసి తండ్రి ప్రకాశ్ తల్లడిల్లిపోయాడు. ఆస్పత్రి బెడ్ బెడ్‌పై కొడుకు పరిస్థితిని చూసి తట్టుకోలేని ప్రకాశ్ అకస్మాత్తుగా గుండెపోటుకు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. హైదరాబాద్ నుంచి ప్రకాశ్ మృతదేహాన్ని స్వగ్రామమైన మాచాపూర్‌కు తరలించారు. బంధువులు, గ్రామస్థుల కన్నీటి మధ్య ప్రకాశ్ అంత్యక్రియలు జరిగాయి.

ఇంటి యజమాని మృతితో

కూలీనాలీ చేస్తూ ప్రకాశ్ భార్య, నలుగురు కొడుకులు అరుణ్, అఖిల్, అజయ్, సుమంత్‌లను పోషించేవాడు. పెద్ద కొడుకు అరుణ్ డిగ్రీ ప్రథమ సంవత్సరం, అఖిల్ ఇంటర్, అజయ్ 9వ తరగతి, సుమంత్ 6వ తరగతి చదువుతున్నారు. కాగా ప్రకాశ్ మృతితో ఆ కుటుంబం రోడ్డున పడింది.

కొడుకు మరణాన్ని జీర్ణించుకోలేక...

కళ్ల ముందే ఒక్కగానొక్క కొడుకు ప్రకాశ్ హఠాన్మరణం చెందడంతో వృద్ధ తల్లిదండ్రులైన జెర్రిపోతుల నర్సయ్య, ఎల్లవ్వ గుండెలవిసేలా ఏడుస్తున్నారు. ఎల్లవ్వ కాలుకు గాయమవడంతో మంచంలో నుంచి లేవలేని పరిస్థితి.

వర్షానికి కూలుతున్న ఇల్లు

ప్రకాశ్ కుటుంబం నివసించే పెంకుటిల్లు ఒకవైపు మొత్తం కూలిపోగా, అందులోనే ఓ చిన్నపాటి గదిలో ఉంటున్నారు. ప్రకాశ్ మృతితో ఆ కుటుంబం కొలుకోలేకపోతుండగా, ఉన్న పెంకుటిల్లు కాస్తా చిన్నపాటి వర్షానికే ఉరుస్తుండటంతో ప్లాస్టిక్ కవర్లు కప్పారు. అయితే... ఆ ఇల్లు ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి.

ఇలా ఆ కుటుంబానికి కష్టాలన్నీ తోడయ్యాయి. ప్రజాప్రతినిధులు వారికి చేయూత, మనోధైర్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. కాగా.. ప్రకాశ్ కుటుంబ పరిస్థితులను తెలుసుకున్న మంత్రి హరీశ్‌రావు తక్షణ సహాయం కింద రూ.5వేలు అందజేశారు.

పురుగుమందు తాగి తండ్రీకొడుకుల ఆత్మహత్య

- తండ్రి మరణాన్ని తట్టుకోలేకే..
- ఒకరోజు తేడాతో ఘటనలు
- పండుగ పూట కుటుంబంలో విషాదం

మద్దూరు: కుటుంబ కలహాలతో మృతిచెందిన తండ్రి మరణాన్ని తట్టుకోలేక కుమారుడు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని సలాఖపూర్ చోటుచేసుకొంది. ఎస్ఐ వీరేందర్ కథనం ప్రకారం.. మండలంలోని ధర్మారం శివారు పిట్టలకాలనీకి చెందిన గుజరాతి సంత్రాలు(55)కు ఇద్దరు భార్యలున్నారు. మొదటి భార్య భాగ్యమ్మను వదిలి పదేళ్ల క్రితం వేలేరు మండలం చౌడాసిపల్లిలోని రాజమ్మను పెళ్లి చేసుకున్నాడు. రాజమ్మ దగ్గరనుంచి ఆరు మాసాల క్రితం సలాఖ్‌పూర్‌కు వచ్చి మొదటి భార్య భాగ్యమ్మతో కల్సి గ్రామ శివారులోని ఓ రైతు మామిడి తోటను కౌలు తీసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో వారం రోజుల క్రితం చిన్న భార్య రాజమ్మ దగ్గరకు వెళ్లి వచ్చాడు. రాజమ్మ రానివ్వడం లేదని, ఆమెకు ఫోన్ చేస్తుండటంతో విసుగుచెందిన భాగ్యమ్మ రానివ్వనప్పుడు ఎందుకు ఫోన్ చేస్తున్నావని మందలించింది. దీంతో మనస్థాపానికి గురైన సంత్రాలు గురువారం ఆ తోటలోనే పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు చేర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ శుక్రవారం మృతిచెందాడు.

తండ్రి సంత్రాలు మరణ వార్తను తట్టుకోలేక మూడో కుమారుడు గుజరాతి చిన్ని(18) కూడా అదే మామిడితోటలో పురుగుమందు తాగాడు. చికిత్స కోసం చేర్యాల ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతి చెందాడు. ఆ కుటుంబంలో పండుగపూట ఒకరోజు తేడాతో తండ్రీకొడుకులు మృతిచెందడంతో పిట్టలకాలనీతో పాటు సలాఖ్‌పూర్‌లో విషాదం నెలకొంది. కాగా.. సంత్రాలు మొదటి భార్యకు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.



మృతులు సంత్రాలు, చిన్ని

పాఠకులకు సూచన:
క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు.
ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.
బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.
పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.
\- మేనేజర్

రోడ్డుప్రమాదంలో మహిళ మృతి


కవిత మృతదేహం

జగదేవ్‌పూర్: మండలంలోని అలిరాజపేట వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో కవిత(35) అనే మహిళ శుక్రవారం మృతి చెందింది. పోలీసుల కథనం ప్రకారం.. మండలంలోని పీర్లపల్లి గ్రామానికి చెందిన కవిత భర్త కిషోర్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై గజ్వేల్‌కు వెళ్తుండగా అలిరాజపేట వద్ద ఎదురుగా వచ్చిన వాహనాన్ని తప్పించబోయి బైక్ అదుపుతప్పి పడిపోవడంతో కవితకు బలమైన గాయాలయ్యాయి. ఆమెను చికిత్స నిమిత్తం గజ్వేల్ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. కవితకు ఇద్దరు పిల్లలున్నారు.

నిరుద్యోగ యువతకు 30న ఇంటర్వ్యూలు

సిద్దిపేట మున్సిపాలిటీ: సిద్దిపేట మున్సిపాలిటీ పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఈ నెల 30న ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ రమణాచారి తెలిపారు. 2017-18 ఆర్థిక సంవత్సరానికి గాను ఉపాధి కోసం ఎస్సీ కార్పొరేషన్‌లో 65 యూనిట్ల కోసం 385మంది దరఖాస్తు చేసుకున్నారని ఆయన తెలిపారు. దరఖాస్తు చేసుకున్నవారు 30న ఉదయం 11 గంటలకు మునిసిపల్ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు ఒరిజినల్ సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు.

గుండెపోటుతో టీఆర్ఎస్ నాయకుడు మృతి

- కుటుంబాన్ని పరామర్శించిన ఆర్డీసీ చైర్మన్ నర్సారెడ్డి


సాంబయ్య(ఫైల్)

జగదేవ్‌పూర్: టీఆర్ఎస్ జగదేవ్‌పూర్ మండల నాయకుడు కొంతాజీ సాంబయ్య(40) శనివారం గుండెపోటుతో మృతిచెందారు. మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన సాంబయ్య టీఆర్ఎస్ ఆవిర్భావం నుంచి పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేశారు. సాంబయ్యకు భార్య కావేరి, ఇద్దరు పిల్లలున్నారు. అతని కుటుంబాన్ని రాష్ట్ర రోడ్ల అభివృద్ధి సంస్థ చైర్మన్ తూంకుంట నర్సారెడ్డి పరామర్శించారు. ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. జడ్పీటీసీ రాంచంద్రం, పీఏసీఎస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేశిరెడ్డి నర్సింహారెడ్డి, సర్పంచులు సుధాకర్‌రెడ్డి, రవిగౌడ్, భాగ్యబాల్‌రాజు, మహేందర్, కరుణాకర్, రజితరమేశ్, మల్లయ్య, నవ్యసుమన్, ఎంపీటీసీలు కోటయ్య, మధుసూదన్‌రెడ్డి, నాయకులు గుండ రంగారెడ్డి, యాదవరెడ్డి, జంభుల శ్రీనివాస్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, మాసపాక యాదగిరి, ధర్మారం మల్లేశం తదితరులు సాంబయ్య కుటుంబాన్ని పరామర్శించారు.

అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

జగదేవ్‌పూర్: అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు జగదేవ్‌పూర్ తహసీల్దార్ నాగమణి తెలిపారు. లారీలో రేషన్ బియ్యాన్ని అక్రమంగా సరఫరా చేస్తున్నారన్న సమాచారం మేరకు జగదేవ్‌పూర్‌లోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ వద్ద ఏపీ 22యూ 3370 నంబర్ గల లారీని తనిఖీ చేయగా అందులో రేషన్ బియ్యాన్ని గుర్తించామన్నారు. యాదాద్రి జిల్లా కొలనుపాకకు చెందిన రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్నారని, లారీని సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌లో అప్పగించామని, బియ్యాన్ని గజ్వేల్‌లోని గోదాంకు పంపిస్తున్నట్లు నాగమణి తెలిపారు.

పురుగు మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

సిద్దిపేట క్రైం: ఆర్థిక ఇబ్బందులు తాళలేక జీవితంపై విరక్తిచెందిన వ్యక్తి పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన జిల్లా కేంద్రంలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. తూర్పుగోదావరి జిల్లా మందపేట మండలం వెలగతోడు గ్రామానికి చెందిన యనమాల రామకృష్ణ అలియాస్ కృష్ణ పనింద్ర(34) రెండేళ్ల క్రితం బతుకుదెరువు కోసం సిద్దిపేటకు వచ్చాడు. పట్టణంలోని కొత్త బస్టాండ్ సమీపంలో గల రాజరాజేశ్వరి బైక్ జోన్‌లో మేనేజర్‌గా పనిచేస్తున్నాడు. ఆర్థిక ఇబ్బందులు ఎక్కువై జీవితం మీద విరక్తి చెందిన రామకృష్ణ శుక్రవారం రాత్రి లింగారెడ్డిపల్లి శివారులో మెట్టుబండల దగ్గర పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. శనివారం ఉదయం వన్‌టౌన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహానికి పంచనామా నిర్వహించి, జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. రామకృష్ణకు రెండేళ్ల పాప ఉందన్నారు.

సొరంగం పనుల్లో ప్రమాదవశాత్తు ఒకరి మృతి

- పలువురికి స్వల్ప గాయాలు

తొగుట: మండలం తుక్కాపూర్ గ్రామశివారులో మల్లన్న సాగర్ కోసం చేపడుతున్న సొరంగం పనుల్లో శనివారం మధ్యాహ్నం బండలు బ్లాస్ట్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కేరళకు చెందిన కంజుమున్ (34)కు తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే 108 వాహనంలో ఏరియా ఆస్పత్రికి తరలించారు. అతడిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు తెలిపారు. కంజుమన్ మృతదేహన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం తరలించారు. ఇదిలా ఉండగా.. ఈ ప్రమాదంలో మరో ముగ్గురికి స్వల్పగాయాలు అయినట్లు తెలిసింది. ఈ సంఘటనపై తొగుట పోలీసులను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేని తెలిపారు.

అమ్మా.. నాన్న ఎక్కడ?

- రోడ్డుప్రమాదంలో తీవ్రగాయాలతో ఆస్పత్రిపాలైన అజయ్
- కుమారుడి పరిస్థితిని చూసి ఆగిన తండ్రి ప్రకాశ్ గుండె
- భర్తను కోల్పోయి, ఆస్పత్రిలో కొడుకు స్థితిని చూసి తల్లడిల్లుతున్న తల్లి
- ఆ ఇంట తీరని విషాదం


ప్రకాశ్(ఫైల్)


అజయ్(ఫైల్)




శిథిలావస్థలో ఉన్న ప్రకాశ్ ఇల్లు, కాలుకు గాయాలతో లేవలేని స్థితిలో ప్రకాశ్ తల్లి

చిన్నకోడూరు: అమ్మా.. నాన్న ఎక్కడ.. నన్ను చూడడానికి రావడం లేదే అని కొడుకు అడుగుతుంటే ఆ తల్లి కన్నీరు మున్నీరవుతోంది. తండ్రి చనిపోయాడనే విషయం తెలియని ఆ బాలుడు ఆసుపత్రిలో బెడ్‌పై ఉండి నాన్నను చూస్తానని, మాట్లాడించండని అడుగుతున్న ప్రశ్నలకు తల్లడిల్లుతోంది. ఒకవైపు ఆసుపత్రిలో క్షతగాత్రుడైన బాలుడు, మరోవైపు ఇంటి యజమాని మృతితో ఆ ఇంట తీరని విషాదాన్ని నింపింది. వివరాల్లోకెళితే... చిన్నకోడూరు మండలం మచాపూర్ గ్రామంలో ఈ నెల 17న ఆదర్శ పాఠశాల విద్యార్థులు బస్సు రాకపోవడంతో ఆటోలో ఇబ్రహీంనగర్‌లోని స్కూల్‌కు బయలుదేరారు.

రామునిపట్ల శివారులోకి రాగానే ఎదురుగా వచ్చిన బైక్‌ను ఆటో ఢీకొట్టింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న మాచాపూర్‌కు చెందిన జెర్రిపోతుల అజయ్(14) అనే విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. పక్కటెముకలు విరిగి, ఊపిరితిత్తుల్లో రక్తం గడ్డ కట్టడంతో మెరుగైన చికిత్స కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. సమాచారం అందుకున్న బాలుడి తల్లిదండ్రులు జెర్రిపోతుల ప్రకాశ్, బాబాయి బోరున విలపిస్తూ హైదరాబాద్‌కు బయలుదేరారు. ఐదు రోజులుగా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కుమారుడి ని చూసి తండ్రి ప్రకాశ్ తల్లడిల్లిపోయాడు. ఆస్పత్రి బెడ్ బెడ్‌పై కొడుకు పరిస్థితిని చూసి తట్టుకోలేని ప్రకాశ్ అకస్మాత్తుగా గుండెపోటుకు గురై అక్కడికక్కడే మృతిచెందాడు. హైదరాబాద్ నుంచి ప్రకాశ్ మృతదేహాన్ని స్వగ్రామమైన మాచాపూర్‌కు తరలించారు. బంధువులు, గ్రామస్థుల కన్నీటి మధ్య ప్రకాశ్ అంత్యక్రియలు జరిగాయి.

ఇంటి యజమాని మృతితో

కూలీనాలీ చేస్తూ ప్రకాశ్ భార్య, నలుగురు కొడుకులు అరుణ్, అఖిల్, అజయ్, సుమంత్‌లను పోషించేవాడు. పెద్ద కొడుకు అరుణ్ డిగ్రీ ప్రథమ సంవత్సరం, అఖిల్ ఇంటర్, అజయ్ 9వ తరగతి, సుమంత్ 6వ తరగతి చదువుతున్నారు. కాగా ప్రకాశ్ మృతితో ఆ కుటుంబం రోడ్డున పడింది.

కొడుకు మరణాన్ని జీర్ణించుకోలేక...

కళ్ల ముందే ఒక్కగానొక్క కొడుకు ప్రకాశ్ హఠాన్మరణం చెందడంతో వృద్ధ తల్లిదండ్రులైన జెర్రిపోతుల నర్సయ్య, ఎల్లవ్వ గుండెలవిసేలా ఏడుస్తున్నారు. ఎల్లవ్వ కాలుకు గాయమవడంతో మంచంలో నుంచి లేవలేని పరిస్థితి.

వర్షానికి కూలుతున్న ఇల్లు

ప్రకాశ్ కుటుంబం నివసించే పెంకుటిల్లు ఒకవైపు మొత్తం కూలిపోగా, అందులోనే ఓ చిన్నపాటి గదిలో ఉంటున్నారు. ప్రకాశ్ మృతితో ఆ కుటుంబం కొలుకోలేకపోతుండగా, ఉన్న పెంకుటిల్లు కాస్తా చిన్నపాటి వర్షానికే ఉరుస్తుండటంతో ప్లాస్టిక్ కవర్లు కప్పారు. అయితే... ఆ ఇల్లు ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి.

ఇలా ఆ కుటుంబానికి కష్టాలన్నీ తోడయ్యాయి. ప్రజాప్రతినిధులు వారికి చేయూత, మనోధైర్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది. కాగా.. ప్రకాశ్ కుటుంబ పరిస్థితులను తెలుసుకున్న మంత్రి హరీశ్‌రావు తక్షణ సహాయం కింద రూ.5వేలు అందజేశారు.

పురుగుమందు తాగి తండ్రీకొడుకుల ఆత్మహత్య

- తండ్రి మరణాన్ని తట్టుకోలేకే..
- ఒకరోజు తేడాతో ఘటనలు
- పండుగ పూట కుటుంబంలో విషాదం

మద్దూరు: కుటుంబ కలహాలతో మృతిచెందిన తండ్రి మరణాన్ని తట్టుకోలేక కుమారుడు పురుగుమందు తాగి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని సలాఖపూర్ చోటుచేసుకొంది. ఎస్ఐ వీరేందర్ కథనం ప్రకారం.. మండలంలోని ధర్మారం శివారు పిట్టలకాలనీకి చెందిన గుజరాతి సంత్రాలు(55)కు ఇద్దరు భార్యలున్నారు. మొదటి భార్య భాగ్యమ్మను వదిలి పదేళ్ల క్రితం వేలేరు మండలం చౌడాసిపల్లిలోని రాజమ్మను పెళ్లి చేసుకున్నాడు. రాజమ్మ దగ్గరనుంచి ఆరు మాసాల క్రితం సలాఖ్‌పూర్‌కు వచ్చి మొదటి భార్య భాగ్యమ్మతో కల్సి గ్రామ శివారులోని ఓ రైతు మామిడి తోటను కౌలు తీసుకుని జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో వారం రోజుల క్రితం చిన్న భార్య రాజమ్మ దగ్గరకు వెళ్లి వచ్చాడు. రాజమ్మ రానివ్వడం లేదని, ఆమెకు ఫోన్ చేస్తుండటంతో విసుగుచెందిన భాగ్యమ్మ రానివ్వనప్పుడు ఎందుకు ఫోన్ చేస్తున్నావని మందలించింది. దీంతో మనస్థాపానికి గురైన సంత్రాలు గురువారం ఆ తోటలోనే పురుగు మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు చేర్యాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో హైదరాబాద్‌కు తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ శుక్రవారం మృతిచెందాడు.

తండ్రి సంత్రాలు మరణ వార్తను తట్టుకోలేక మూడో కుమారుడు గుజరాతి చిన్ని(18) కూడా అదే మామిడితోటలో పురుగుమందు తాగాడు. చికిత్స కోసం చేర్యాల ఆస్పత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతి చెందాడు. ఆ కుటుంబంలో పండుగపూట ఒకరోజు తేడాతో తండ్రీకొడుకులు మృతిచెందడంతో పిట్టలకాలనీతో పాటు సలాఖ్‌పూర్‌లో విషాదం నెలకొంది. కాగా.. సంత్రాలు మొదటి భార్యకు నలుగురు కుమారులు, ఇద్దరు కుమార్తెలున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు.




మృతులు సంత్రాలు, చిన్ని

సీఎం కేసీఆర్‌కు భజన చేస్తున్న గవర్నర్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న పొన్నం ప్రభాకర్

- రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్న సీఎం
- ప్రశ్నించే వారిపై కేసులు పెడుతూ దౌర్జన్యానికి దిగుతున్న సర్కార్
- ప్రజలు తిరగబడే రోజు దగ్గర్లోనే ఉంది
- ప్రతి పక్షాలపై విమర్శలు మాని అభివృద్ధిపై దృష్టి పెట్టాలి
- టీపీసీసీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్

అక్కన్నపేట: రాజ్యాంగ విలువలను కాలరాస్తూ సీఎం కేసీఆర్‌కు గవర్నర్ నర్సింహన్ భజన చేస్తున్నాడని టీపీసీసీ ఉపాధ్యక్షుడు మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌గౌడ్ అన్నారు. శనివారం అక్కన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సీఎం కేసీఆర్ తానే అంటే గవర్నర్ నరసింహన్ తందానా అంటూ భజన చేస్తున్నారని ఆయన ఆరోపించారు. సీఎం కేసీఆర్ కెబినెట్‌లో గవర్నర్‌కు భజన శాఖ ఇవ్వాలని కేసీఆర్‌కు హితవు పలికారు. తెలంగాణ రాష్ట్ర సాధించిన తరువాత కాంగ్రెస్ ప్రభుత్వం రూ.60వేల కోట్ల అప్పు ఉంటే మూడేళ్ల కాలంలో సీఎం కేసీఆర్ రూ.1.60కోట్లు అప్పుచేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేస్తున్నాడని దుయ్యబట్టారు. రాష్ట్రంలో కడుతున్న ప్రాజెక్టులపై ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులు పెడుతూ దౌర్జన్యానికి దిగుతున్నారని ఆరోపించారు. టీఆర్ఎస్ సర్కార్ దౌర్జన్యం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ప్రతి పక్షాలపై విమర్శలు మానుకుని అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ప్రభుత్వానికి హితవు పలికారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పనుల పేరా కమీషన్లు దండుకుంటున్న ఘనత టీఆర్ఎస్‌దేనన్నారు. పరిహారం కోసం భూ నిర్వాసితులు కోర్టుకు వెళితే కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులే కోర్టులో కేసు వేశారని ఆరోపించడం సరికాదన్నారు.కేంద్రంలో బీజేపీ ప్రభుత్వంతో జీఎస్టీ అమలు చేసినప్పుడు స్వాగతించిన సీఎం కేసీఆర్ మళ్లీ కోర్టుకు వెళతామని చెప్పడం సరికాదన్నారు. గత ప్రభుత్వాల వల్లే తెలంగాణలో అభివృద్ధి పనులు జరుగలేదని మాట్లాడుతున్న టీఆర్ఎస్ ప్రభుత్వపెద్దలు ప్రస్తుతం సీఎం కేసీఆర్ కెబినెట్‌లో ఉన్న సగం మంది మంత్రులు టీడీపీ, కాంగ్రెస్ ప్రభుత్వంతో పని చేసిన వారేనని వారికి అప్పుడు సోయి తప్పిందా అని ప్రశ్నించారు. మామా అల్లుళ్లు అయిన సీఎం కేసీఆర్, మంత్రి హరీశ్‌రావు గతంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మంత్రులుగా పనిచేశారని గుర్తు చేశారు. ఎంత సేపూ ప్రతి పక్షాలను విమర్శించడం తప్ప అభివృద్ధిపై దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. డబుల్ బెడ్‌రూం ఇళ్లు, దళితులకు 3 ఎకరాల భూమి, బీసీ రుణాలు, విద్యార్థులకు స్కాలర్ షిప్‌లు, ఉపాధి కూలీల బిల్లులు రావడం లేదని దీని పైన ప్రభుత్వం దృష్టి పెట్టాలన్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజలు తిరుగబడే రోజు దగ్గర్లో ఉందన్నారు. గిరిజనుల పదిశాతం రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ మొదటి వారంలో జిల్లా కలెక్టర్ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, డీసీసీ అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి, డీసీసీ కార్యదర్శులు చిత్తారి రవీందర్, కొమటిసత్యనారాయణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యాల సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఆకుల వెంకట్, కాసర్ల అశోక్‌బాబు, నాయకులు అక్కు శ్రీనివాస్ , బొల్లి శ్రీనివాస్, జంగపల్లి అయిలయ్య వాలనవీన్‌రావు,జీల వాసు తదితరులు ఉన్నారు.

సోలార్ టవర్ల నిర్మాణానికి బ్రేక్

- స్టే ఇచ్చిన కోర్టు
- కోర్టును ఆశ్రయించిన 12 మంది రైతులు

సిద్దిపేట రూరల్ : సోలార్ టవర్ల నిర్మాణానికి బ్రేక్ పడింది. 12 మంది బాధిత రైతులు కోర్టును ఆశ్రయించడం వల్ల 10 రోజులు గడువు లభించింది. సిద్దిపేట మండలం చిన్నగుండవెల్లి గ్రామంలోని పలువురు రైతులకు సంబంధించి పంట పొలాల్లో అనుమతులు లేకుండానే సురజ్ కిరణ్ సోలార్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ టవర్లు నిర్మించేందుకు రంగం సిద్ధం చేసింది. టవర్లు నిర్మించే స్థలంలో, నిర్మాణ స్థలానికి వాహనాలు వెళ్లేందుకు అవసరమైన దారికి గల భూమిలోని పంటలను ధ్వంసం చేయడం వల్ల ఆగ్రహించిన రైతులు టవర్ల నిర్మాణ పనులను అడ్డుకున్నారు. దాంతో సోలార్ ప్లాంట్ యజమాని రైతులపై పోలీసులకు పిర్యాదు చేశారు. కేసులు నమోదు చేసిన పోలీసులు రైతులను బెదిరింపులకు గురిచేసినట్లు రైతులు తెలిపారు. సోలార్ ప్లాంట్ యజమానికి వత్తాసు పలుకుతూ పంట పొలాలను ధ్వంసం చేసి టవర్లు నిర్మించేందుకు పోలీసులు కాపలాగా ఉండటం వంటి అంశాలను రైతులు కోర్టుకు విన్నవించారు. వచ్చే నెల 6వ తేదీ వరకు నిర్మాణ పనులు చేపట్టవద్దని కోర్టు స్టే ఇచ్చింది. శనివారం సోలార్ ప్లాంట్, టవర్ల నిర్మాణదారులకు నోటీసులు జారీ చేశారు.

దత్తత గ్రామాల్లోని రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

- సీడ్ కార్పొరేషన్ జిల్లా ఇన్‌చార్జి ఎస్‌కే సింగ్
- దత్తత గ్రామాల్లో పంటల పరిశీలన



పంటలను పరిశీలిస్తున్న ఎస్‌కే సింగ్

మర్కుక్: దత్తత గ్రామాల్లోని రైతులు సోయాబీన్, కంది పంటలకు సస్య రక్షణ చర్యలు చేపట్టాలని సీడ్ కార్పొరేషన్ జిల్లా ఇన్‌చార్జి ఎస్‌కే సింగ్ సూచించారు. శనివారం దత్తత గ్రామాలలోని సోయాబీన్, కంది, వరి పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కంది, సోయాబీన్ పంటల విత్తనోత్పత్తికి ఎంపిక చేశామన్నారు. రైతులు కలుపు నివారణ చర్యలు చేపడితే గత సంవత్సరం కంటే ఈ సారి అధిక దిగుబడులు వచ్చే అకాశముందన్నారు. ఈ కార్యక్రమంలో సీడ్ కార్పొరేషన్ డివిజన్ శ్రీరాజ్, వ్యవసాయశాఖ ఓఎస్‌డీ రామచంద్రం, సర్పంచ్ భాగ్యబాల్‌రాజు, ఎంపీటీసీ భాగ్యమ్మవెంకటేశ్, వీడీసీ చైర్మన్ కిష్టారెడ్డి, వైస్‌చైర్మన్ తుమ్మ కృష్ణ, మర్కుక్ వ్యవసాయశాఖ అధికారి రమేశ్, ఏఈవో శివకుమార్, రైతులు వెంకటరెడ్డి, శ్రీశైలం, నర్సింహ్మారెడ్డి, సత్తయ్య, రాములు పాల్గొన్నారు.

పొగ రహిత నియోజకవర్గమే లక్ష్యం

- జిల్లా పౌర సరఫరాల శాఖాధికారి వెంకటేశ్వర్లు



సిలిండర్లను పరిశీలిస్తున్న డీఎస్వో వెంకటేశ్వర్లు

గజ్వేల్: పొగ రహిత నియోజకవర్గమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. గజ్వేల్ -ప్రజ్ఞాపూర్ నగరపంచాయతీ పరిధిలోని శేషమా ఇండేన్ గ్యాస్ ఏజెన్సీలో గ్యాస్ సిలిండర్లును ఆయన శనివారం తనిఖీ చేశారు. మొదటి విడతలో గజ్వేల్ నియోజకవర్గానికి 4700 గ్యాస్ కనెక్షన్లు మంజూరయ్యాయని, వీటిలో గజ్వేల్ మండలంలో 500మంది నిరుపేదలకు అందించనున్నట్లు తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంలో గ్యాస్ లేని ఇళ్లు ఉండొద్దన్నదే ప్రభుత్వ లక్ష్యమని, గజ్వేల్ మండలంలో మరో 2170మంది అర్హులైన నిరుపేదలు ఉన్నట్లు గుర్తించామని త్వరలోనే వారికి అందజేస్తామన్నారు. శేషమా ఇండేన్ గ్యాస్ నిర్వాహకులు రామలింగేశ్వర్‌రావు ఉన్నారు.

శోభాయమానంగా వినాయక మండపాలు

- కొలువు తీరిన లంబోదరులు
- అలంకరణలో అలరిస్తున్న మండపాలు
- జిల్లాలో 1877 విగ్రహాల ఏర్పాటు
- పోలీసుల అనుమతితో మండపాల ఏర్పాటు
- డీజేలు లేకుండా మైకులకే పరిమితం
- విద్యుత్ కాంతులతో ఆకట్టుకున్న మండపాలు



సిద్దిపేటలో ఏర్పాటు చేసిన భారీ వినాయకుడి విగ్రహం

సిద్దిపేట రూరల్ : వినాయక నవరాత్రి ఉత్సవాలకు సిద్దిపేట భక్తి భావంతో నిండి పోయింది. వినాయక చవితి పండుగ రోజున ప్రారంభమైన ఉత్సవాలు 9 రోజుల పాటు జరగనున్నాయి. వినాయక పండగ అంటేనే పల్లె, పట్టణం అంతా వినాయక మండపాలతో మైకుల పాటలతో మారు మోగుతాయి. ఈ సారి పోలీసుల అనుమతి తప్పనిసరి చేయడంతో ఏర్పాటు చేసే సంస్థలు, యువజన సంఘాలకు అనుమతి తీసుకోవడం తప్ప లేదు. డీజే సౌండ్ లేకుండా కేవలం మైకులతోనే పాటలు పెట్టడానికే అనుమతి పొందారు. సిద్దిపేట జిల్లాలో మొత్తం 1877 విగ్రహాలను ఏర్పాటు చేశారు. ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు తగు చర్యలు తీసుకుంటున్నారు. ఇక సిద్దిపేట పట్టణంలో మండపాలను శోభాయమానంగా తయారు చేశారు. పలు చోట్ల వినాయకుల మండపాల అలంకరణ ఇతర ప్రాంతాల నుంచి నిపుణులను తీసుకువచ్చి చేపించారు. పోటీ పడి ఎత్తయిన విగ్రహాలను ఏర్పాటు చేశారు. విద్యుత్ దీపాల అలంకరణతో ఆకట్టుకునేలా తయారు చేశారు. మండపాల వద్ద భక్తితో కూడిన సాంస్కృతిక కార్యక్రమాలు, భజనలు చేయడానికి నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. 9 రోజుల పాటు మండపాల వద్ద ఉదయం, సాయంత్రం పూజా కార్యక్రమాలు , అన్నదానం, ప్రసాద వితరణ కార్యక్రమాలకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. ఇలా 9 రోజుల పాటు ప్రజల్లో భక్తి భావం కలిగించే కార్యక్రమాలు జరుగుతాయని చెప్పవచ్చు.

ఉన్నత శిఖరాలను అధిరోహించిన క్రీడాకారులందరూ గ్రామీణులే

- లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్, స్వర్ణధామ అధ్యక్షుడు సాంబశివరావు



విజేతలకు బహుమతులు ప్రదానం చేస్తున్న సాంబశివరావు

మర్కుక్: ఉన్నత శిఖరాలను అధిరోహించిన క్రీడాకారులందరూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చినవారేనని లయన్స్‌క్లబ్ ఆఫ్ హైదరాబాద్, స్వర్ణధామ అధ్యక్షుడు సాంబశివరావు అన్నారు. శనివారం మర్కుక్ మండలం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై బహుమతులు ప్రదానం చేశారు. మర్కుక్ మండల కేంద్రంలో నిర్వహించిన క్రీడలకు మర్కుక్, పాములపర్తి, పాతూర్, దామరకుంట, ఎర్రవల్లి, పాతూర్, శివార్‌వెంకటాపూర్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. మర్కుక్ పాఠశాల ప్రథమ స్థానంలో నిలిచింది. విద్యాధికారి వెంకటేశ్వర్‌గౌడ్, లయన్స్‌క్లబ్ కార్యదర్శి మోహన్‌రావు, పీఆర్‌టీయూ అధ్యక్షుడు వైవీఎన్‌రెడ్డి, కార్యదర్శి శేఖర్, టీపీటీఎఫ్ అధ్యక్షుడు రాజిరెడ్డి, టీటీ ఎఫ్ అధ్యక్షుడు దుర్గయ్య, సర్పంచ్ నర్సింలు, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు అమరనాథ్, పీఈటీలు వెంకటరెడ్డి, ప్రభావతి పాల్గొన్నారు.

నీళ్లు రావాలె.. కరువు పోవాలె

- కాళేశ్వరానికి జై కొట్టిన జిల్లా
- ప్రజాభిప్రాయ సేకరణకు భారీగా హాజరైన ప్రజలు, అఖిలపక్షాలు
- పరిహారం పెంచాలన్న వేములఘాట్ గ్రామస్థులు
- నిరసన తెలిపిన టీడీపీ, కాంగ్రెస్ నాయకులు
- రాష్ట్రంలోనే అత్యధికంగా 106 మంది అభిప్రాయాలు
- ప్రశాంతంగా కార్యక్రమాన్ని నిర్వహించిన కలెక్టర్ వెంకట్రామారెడ్డి


మాట్లాడుతున్న కలెక్టర్ వెంకట్రామారెడ్డి

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సిద్దిపేట: కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంతో పర్యావరణం ప్రభావంపై శనివారం సిద్దిపేటలోని వయోల గార్డెన్‌లో ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహించారు. ముంపు గ్రామాల నిర్వాసితులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాసంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి తమ అభిప్రాయాన్ని వినిపించారు. మెజార్టీ సభ్యులు ప్రాజెక్టులకు తమ మద్దతును ప్రకటించి జైకొట్టారు.

ఎక్కువ మందికి మాట్లాడే అవకాశం

కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణంపై ఇప్పటికే పలు జిల్లాల్లో అభిప్రాయ సేకరణల కార్యక్రమాలు జరిగాయి. కాగా రాష్ట్రంలోనే అత్యధికంగా సిద్దిపేట జిల్లాలో 106 మంది అభిప్రాయాలను సేకరించారు. వీరిలో మెజార్టీశాతం ప్రాజెక్టు నిర్మించాలని మద్దతు తెలిపారు. ముంపు గ్రామం వేములఘాట్‌కు చెందిన పలువురు మాట్లాడుతూ ప్రాజెక్టులకు తాము వ్యతిరేకం కాదని, అయితే పరిహారం పెంచాలని డిమాండ్ చేశారు. ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఫారూక్‌హుస్సేన్, ఎమ్మెల్యేలు సోలిపేట రామలింగారెడ్డి, సతీశ్‌బాబు, ఆర్‌డీసీ చైర్మన్ నర్సారెడ్డి, హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ భూంరెడ్డిలు కూడా తమ అభిప్రాయాన్ని సానుకూలంగా వెల్లడించారు. టీడీపీ రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షుడు వంటేరు ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ నాయకుడు చెరుకు శ్రీనివాసరెడ్డిలు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ముంపు గ్రామాల రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టు సంఘం నేత రంగాచారి, తెలంగాణ వికాస సమితి ప్రతినిధి భగవాన్‌రెడ్డి, రచయిత సంఘం నేత పొన్నాల బాలయ్య, రైతు సంఘం నాయకులు శ్రీహరిరావు, విద్యార్థి విభాగం నాయకులు మెరుగు మహేశ్, రిటైర్డ్ వ్యవసాయాధికారి నారాయణరెడ్డి, రిటైర్డ్ ఇంజనీర్ సత్తిరెడ్డిలు సానుకూలంగా మద్దతు తెలిపారు.

కలెక్టర్ ఆధ్వర్యంలో కార్యక్రమం

శనివారం ఉదయం 11 గంటల వరకే వయోల గార్డెన్‌కు పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. అయితే ఈ కార్యక్రమానికి ఆటంకాలు కలిగే సూచనలున్నాయని పోలీసులకు సమాచారం రావడంతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రతీ ఒక్కరిని తనిఖీ చేసి లోపలకు పంపించారు. ముందుగా కార్యక్రమానికి హాజరైన వాళ్లందరిలో అభిప్రాయాలు తెలిపేవారి పేర్ల జాబితాను తయారు చేశారు. స్వయం గా ఒక్కొక్కరిని కలెక్టర్ పిలిపించి మాట్లాడించారు. పర్యావరణేతర విషయాలు మాట్లాడితే వెంటనే హెచ్చరిస్తూ, మూడు నిమిషాలకు మించి సమయం ఇవ్వకుండా సజావుగా ముందుకు నడిపించారు. ముంపు గ్రామాల ప్రజల నుంచి ఒకానొక దశలో నిరసన వ్యక్తమైన తరుణంలో ఆ గ్రామస్థులకు కూడా సాధ్యమైనంత మందికి మాట్లాడే అవకాశాన్ని కల్పించారు.

పలువురి నిరసన

ముంపు గ్రామం తొగుట మండలం వేములఘాట్‌కు చెందిన పలువురు ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చారు. వయోల గార్డెన్‌లోకి చొచ్చుకు వస్తూ వ్యతిరేకంగా నినాదాలు చేయడంతో పోలీసులు లోపలికు అనుమతించలేదు. చివరకు గ్రామానికి చెందిన కొంతమందిని కార్యక్రమానికి అనుమతించారు. వారు తమ అభిప్రాయాలను తెలిపారు. ప్రాజెక్టులను అడ్డుకుంటున్నామని తమను బద్‌నాం చేయొద్దని సూచించారు. పరిహారం పెంచితే భూములు ఇవ్వడానికి సిద్ధమేనని ప్రకటించారు. అనంతరం రంగధాంపల్లి వద్ద రాజీవ్‌రహదారిపై రాస్తారోకో చేశారు. వీరికి టీడీపీ నేత వంటేరు ప్రతాపరెడ్డి, కాంగ్రెస్‌నేత చెరుకు శ్రీనివాసరెడ్డి మద్దతు ప్రకటించారు. రాకపోకలకు తీవ్ర అంతరాయం కలగడంతో పోలీసులు అదుపులోకి తీసుకొని ఆ తర్వాత విడుదల చేశారు.

ప్రజాభిప్రాయ సేకరణ ఫంక్షన్ హాల్‌లోనా ?

- ఇదేమన్నా టీఆర్ఎస్ ప్లీనరీ సమావేశమా !
- టీడీపీ తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి


వంటేరు ప్రతాప్‌రెడ్డిని అరెస్టు చేసి తీసుకెళ్తున్న పోలీసులు

సిద్దిపేట అర్బన్ : పర్యావరణ పరిరక్షణ అభిప్రాయ సేకరణ పెట్టాల్సింది పబ్లిక్ ఫంక్షన్‌హాల్‌లో కాదని టీడీపీ తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. శనివారం సిద్దిపేటలో కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ పరిరక్షణ ప్రజాభిప్రాయ సేకరణకు వచ్చిన ఆయనను పోలీసులు అరెస్టు చేయడం పట్ల నిరసన వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ పోలీసుల బలంతో అభిప్రాయ సేకరణ నిర్వహించడం అన్యాయం అన్నారు. రైతులను వెనుక వరుసలో నిలబెట్టి టీఆర్ఎస్ నాయకులను ముందు వరుసలో కూర్చోబెడతారా ! ఇది ప్రజాభిప్రాయసేకరణా లేక టీఆర్ఎస్ ప్లీనరా ! తెలియడం లేదన్నారు. టీఆర్ఎస్ వాళ్లు మాట్లాడుతుంటే ఏం అనరు, రైతులు మాట్లాడుతుంటే మైకులు కట్ చేస్తారా, ఇదేనీ మీ ప్రజాభిప్రాయం అని ప్రశ్నించారు. ప్రాజెక్టు నిర్మాణం అయ్యేది ఎక్కడ - అభిప్రాయ సేకరణ పెట్టింది ఎక్కడ, ఇంతకంటే ప్రగతి భవన్‌లో పెట్టుకొని సర్టిఫికెట్ ఇచ్చుకుంటే సరిపోయేది కదా అన్నారు. ఈ సేకరణను టీడీపీ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. మీటింగ్‌కు రమ్మని పిలిచి టీఆర్ఎస్ వాహనాలను అనుమతించి రైతుల వాహనాలను అడుగడుగునా అడ్డుకుంటారా అని ప్రశ్నించారు. అధికారులను కోర్టుకు ఈడ్చి అభిప్రాయ సేకరణ సక్రమంగా రైతుల సమక్షంలో జరిగేలా చూడాలని కోరతామన్నారు. ఆయన వెంట చెరుకు శ్రీనివాస్‌రెడ్డి, దరిపల్లి చంద్రం, జంగిటి శ్రీను, కొండపోచమ్మ భూ నిర్వాసితులు, మల్లన్నసాగర్ భూనిర్వాసితులు ఉన్నారు.

వేములఘాట్ భూనిర్వాసితులను అడ్డుకున్న పోలీసులు


వేములఘాట్ వాసులను అడ్డుకుంటున్న పోలీసులు

తొగుట: కాళేశ్వరం ప్రాజెక్ట్ కోసం సిద్దిపేటలో నిర్వహిస్తున్న ప్రజాభిప్రాయ సేకరణలో తమ గోడు వెళ్లబోసుకునేందుకు మల్లన్నసాగర్ ముంపు గ్రామమైన తొగుట మండలం వేములఘాట్ గ్రామ భూనిర్వాసితులు శనివారం భారీగా తరలివెళ్లారు. గ్రామం నుంచి 3 డీసీఎం వాహనాలు, 2 ఆటోలు, కార్లు, మోటార్ సైకిళ్లపై 500 మంది వరకు వెళ్తుండగా పోలీసులు ఏటిగడ్డ కిష్టాపూర్ గ్రామ శివారులో వారిని అడ్డుకున్నారు. దీంతో గ్రామస్థులు, పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. తమను ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లవద్దని లిఖిత పూర్వకంగా రాసి ఇస్తే తిరిగి గ్రామానికే వెళ్లి పోతామని వారు పోలీసులకు సూచించారు. ఐనప్పటికి పోలీసులు వారిని అక్కడి నుండి ముందుకు కదలనీయలేదు. వాహనాలలో వెళ్తున్న ప్రతి ఒక్కరి పేరు, తండ్రి పేరుతో సహా నమోదు చేసుకున్న తర్వాతనే వదిలిపెడతామని పోలీసులు తేల్చిచెప్పారు. కావాలనే పోలీసులు కాలయాపన చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ప్రాజెక్టుకు మేము అడ్డం కాదు

- అభిప్రాయాలు వ్యక్తం చేసిన రైతులు, అఖిలపక్షం నాయకులు, ప్రజా సంఘాలు, కుల సంఘాలు

సిద్దిపేట కల్చరల్ : కాళేశ్వరం ప్రాజెక్ట్‌తో పాటు, కొమురవెల్లి మల్లన్నసాగర్, రంగనాయకసాగర్, కొండపోచమ్మసాగర్ ప్రాజెక్ట్‌లపై శనివారం సిద్దిపేటలో నిర్వహించిన పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ చిన్న చిన్న సంఘటనలు మినహా ప్రశాంతంగా ముగిసింది. పట్టణంలోని వయోల గార్డెన్‌లో కలెక్టర్ ఆధ్వర్యంలో ఉదయం 11 గంటలకు మొదలైన ప్రజాభిప్రాయ సేకరణ సాయంత్రం 4 గంటల వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు, ప్రజా సంఘాలు, అన్ని కుల సంఘాల అమోదం తెలుపుతూ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.



హాజరైన రైతులు, తదితరులు, ర్యాలీగా వస్తున్న మత్స్య కార్మికులు

రాష్ట్రం సాధించుకున్నదే నీళ్ల కోసం


రాష్ట్రం సాధించుకుంది నీళ్లు, నియామకాలు, ఉద్యోగాల కోసమే. రైతులకు సాగు నీరందించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రాజెక్టులను నిర్మిస్తోంది. రైతులు పంట పండించేందుకు బోర్లు వేసినా అవి నిర్వీర్యమైతున్నాయి. ప్రాజెక్టులు నిర్మించడం వల్ల సాగు, తాగునీరుతో పాటు భూగర్భ జలాలు పెరుగుతాయి.

- ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

రైతుల బాధలు నాకు తెలుసు


నేను రైతును కాకున్నా, రైతుల బాధలు నాకు తెలుసు. వారి బాగోగుల కోసం వంద శాతం ఈ ప్రాజెక్ట్ అవసరమే. ప్రాజెక్ట్ కావాలనుకునే వారు చేతులు లేపి ఆమోదం తెలపాలి. మంత్రి హరీశ్‌రావుతో మహబూబ్‌నగర్‌లో పర్యటించినపుడు రైతల బాధ అర్థమైంది. కేసీఆర్ వచ్చాక రైతుల కళ్లలో ఆనందం కనబడుతుంది. ఈ ప్రాజెక్ట్‌ను నిర్మించాల్సిందే.

- ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్

పర్యావరణాన్ని నష్టపరిచేది కాదు


కాళేశ్వరం ప్రాజెక్ట్ పర్యావరణాన్ని నష్ట పరిచేది కాదు. మొదట ప్రాజెక్ట్‌లు కావాలా వద్దా అన్న చర్చ కూడా జరగాలి. భూములు కొల్పోతున్న రైతులకు న్యాయం చేస్తాం. ఈ ప్రాజెక్ట్ నిర్మిస్తే సాగునీరందుతుంది. సీఎం కేసీఆర్ రైతుల కళ్లలో ఆనందం చూడడానికే ఈ ప్రాజెక్ట్‌లు నిర్మిస్తున్నారు. ఈ ప్రాంతమంతా సస్యశ్యామలం అవుతుంది.

- రామలింగారెడ్డి, ఎమ్మెలే, దుబ్బాక

భూనిర్వాసితులకు అండగా ఉండాలి


ప్రాజెక్ట్‌లతో ఎంత లాభం కలుగుతుందో, అంతే నష్టం జరుగుతుంది. భూనిర్వాసితులకు నష్టపరిహారం పెంచాలి. ప్రభుత్వం ముంపునకు గురైన వారికి అండగా ఉండాలి. భూసేకరణ జరగకముందే ప్రజాభిప్రాయ సేకరణ చేయాల్సింది. నిర్వాసితుల పక్షాన పోరాటం చేస్తుంటే లాఠీచార్జీలు చేయించింది. మేము ప్రాజెక్ట్‌లకు వ్యతిరేకం కాదు.

- వంటేరు ప్రతాప్‌రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు

త్వరగా నిర్మించండి


నేడు నిర్మిస్తున్న ప్రాజెక్టులు రాష్ట్రానికి వరప్రాదాయినిలా మారాయి. మా నీళ్లు మా ప్రాజెక్ట్‌లు మాకే కావాలి. ప్రాజెక్ట్‌లు నిర్మించి రైతులకు సాగు నీరందించండి. నీరుంటేనే వ్యవసాయం ఉంటుంది. రైతు బాగుంటాడు. ఆలస్యం చేయకుండా వేగంగా నిర్మించాలి.

- మారెడ్డి హన్మంతరెడ్డి, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు

ఉపాధి దొరుకుతుంది

జిల్లా కరువుకు చిరునామాగా ఉంది. ప్రాజెక్ట్‌లు నిర్మిస్తేనే శాశ్వత పరిష్కారం లభిస్తుంది. రైతుల ఆత్మహత్యలు, ఆకలి చావులు ఆగిపోతాయి. జిల్లా సమగ్ర వికాసానికి దోహదపడుతుంది. పరిశ్రమలు ఏర్పడి ఉపాధి మెరుగుపడుతుంది. పర్యావరణానికి నష్టం వాటిల్లదు.

కె. రంగాచారి, టీయూడబ్ల్యూజే, ఐజేయూ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు

పర్యావరణానికి ముప్పు కాదు

పర్యావరణానికి సంబంధించి ఈ ప్రాజెక్ట్ నిర్మిస్తే ముప్పు వాటిల్లదు. వ్యవసాయంపై ఆధారపడిన వారికి ఈ ప్రాజెక్ట్ వల్ల ఉపయోగం తప్ప నిరుపయోగం ఉండదు. గతం లో ఎన్నో ప్రాజెక్ట్‌లు నిర్మించిన అనుభవంతో చెప్తున్నాను. భూనిర్వాసితులకు ప్రభుత్వం నష్ట పరిహారమందించాలి. ఎలాంటి అలసత్వం లేకుండా నిర్మించి సాగునీరందించాలి.

- సత్యానంద్, రిటైర్డ్ సీఈ కాళేశ్వరం

వంద శాతం నిర్మించాల్సిందే


వంద శాతం కాళేశ్వరం ప్రాజెక్ట్‌ను నిర్మించాల్సిందే. దీని ద్వారా జిల్లా సస్యశ్యామలమవుతుంది. ఇప్పుడు ప్రజాభిప్రాయ సేకరణ జరపడం ఎందుకు. రైతులకు ఉన్న అను మానాలన్నీ నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. నిర్వాసితులకు రోడ్డు పైకి తీసుకురావడం అన్యాయం.

- మంద పవన్, సీపీఐ, సిద్దిపేట జిల్లా కార్యదర్శి

పరిహారం పెంచాలి


ప్రాజెక్ట్ వద్దని మేము ఏనాడు అనలేదు. వేములఘాట్ గ్రామస్థులకు పరిహారం పెంచి ఇవ్వాలి. ప్రాజెక్ట్‌లు వద్దని అంటున్నామని మమ్మల్ని బద్‌నామ్ చేయకండి. పోలీసుల అత్యుత్సాహం పనికిరాదు. ప్రజాభిప్రాయానికి వస్తుంటే అరెస్టు చేస్తారా ?

- అడియాల రంగారెడ్డి, వేములఘాట్ గ్రామస్థుడు

తీర్మానం అవసరం లేదా

ప్రాజెక్ట్‌పై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కోసం వస్తుంటే పోలీసులు అడ్రస్ తీసుకొని అనుమతించారు. ఇది సరైన పద్ధతి కాదు. మా గ్రామంలోని ఫారెస్ట్ ఏరియాలో విలువైన ఔషధ మొక్కలున్నాయి. 3 పంటలు పండిస్తున్నాం. ఈ పాజెక్ట్ నిర్మిస్తే మేము సర్వస్వం కొల్పోతాం.

- శ్రీనివాస్‌రెడ్డి, వేములఘాట్

బోర్లు ఎండిపోతున్నాయి


భూగర్భ జలాలు లేక బోర్లు ఎండి పోతున్నాయి. ప్రాజెక్ట్ ద్వారా రైతులకు సాగునీరుతో పాటు కుంటలు, చెరువులు నిండటంతో భూగర్భ జలాలు పెరుగుతాయి. రైతు ఆత్మహత్యలు ఆగిపోతాయి.

- గంగవ్వ, నంగునూరు

సిద్దిపేట

బాలాజీ	లై
సీతారామాంజనేయ	ఫిదా
శ్రీనివాస	జయ జానకి నాయక
వెంకటేశ్వర	నేనే రాజు నేనే మంత్రి

సినిమాలు

దుబ్బాక

శ్రీనివాస	నేనే రాజు నేనే మంత్రి

చేర్యాల

బాలాజీ	లై



దుబ్బాక ఆసుపత్రిలో సీసీ కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామలింగారెడ్డి

దుబ్బాక: మండల కేంద్రమైన దుబ్బాక కమ్యూనిటీ ఆసుపత్రిలో శుక్రవారం సాయంత్రం రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్, స్థానిక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి సీసీ కెమెరాలను ప్రారంభించి మాట్లాడారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు అన్ని సౌకర్యాలను కల్పిస్తామన్నారు. కార్పొరేట్ ఆసుపత్రులను తలదన్నె రీతిలో ఇక్కడ వైద్యసేవలు అందుతాయని ఆయన చెప్పారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యసేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ఎల్లారెడ్డి, డాక్టర్ సాయిరాం, సీఐ నిరంజన్, ఎస్ఐ సుభాష్‌గౌడ్, టీఆర్ఎస్ నాయకులు ఆస స్వామి, తౌడ శ్రీనివాస్, రొట్టె రమేష్, రాజు, నారాయణ, భూంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెద్దచీకోడులో పేకాటరాయుళ్ల అరెస్టు

దుబ్బాక: మండలంలోని పెద్దచీకోడు గ్రామంలో శుక్రవారం 9 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్టు ఎస్ఐ సుభాష్‌గౌడ్ తెలిపారు. నమ్మదగిన సమాచారం మేరకు గ్రామంలోని పశువుల పాకలో పేకాట స్థావరంపై దాడి చేసి గ్రామానికి చెందిన కొంగరి సంజీవరెడ్డి, పెంటల భూమయ్య, పెంటం రాజు, వనం పర్శారాములు, సల్కం దుర్గయ్య, కాశబాల రాజయ్య, గడ్డం శ్రీనివాస్, ఎండీ గుర్షన్‌లను పట్టుకున్నట్లు చెప్పారు. వారి వద్దనుంచి రూ.53వేల నగదు, 9 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని, మూడు వాహనాలను కూడా సీజ్ చేశామన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

• **టీపీటీఎఫ్ మిరుదొడ్డి మండల అధ్యక్షుడు రామచంద్రం**

మిరుదొడ్డి: సీపీఎస్‌ను రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్నే కొనసాగించాలని టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు రామచంద్రం డిమాండ్ చేశారు. శనివారం మిరుదొడ్డిలోని జడ్పీహెచ్ఎస్‌లో సెప్టెంబరు 1న నిర్వహించే పెన్షన్ విద్రోహ దినం వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించి, ఉపాధ్యాయులందరూ సామూహిక సెలవు పెట్టి, నల్ల బ్యాడ్జీలను ధరించి, జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాలో పాల్గొనాలన్నారు. ఆయన వెంట టీపీటీఎఫ్ నాయకులు యాదగిరి, మల్లేశం, శివాజీ, అమరేందర్‌రెడ్డి, నాగేందర్, వెంకటనర్సింలు, శ్రీనివాస్, ఆంజనేయులు, బాలకృష్ణ, రాజమణి, శ్రీలత, పద్మ, స్వర్ణలత, జ్యోతి, అపర్ణ, చంద్రశేఖర్, గౌతమి, జగదీశ్వర్, బాల్‌రాజు ఉన్నారు.

దుబ్బాకలో

దుబ్బాక: సీపీఎస్‌ను రద్దు చేయాలంటూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న పెన్షన్ విద్రోహ దినంగా పాటించాలని ఉపాధ్యాయ సంఘ నాయకులు పిలుపునిచ్చారు. శనివారం దుబ్బాకలోని మండల వనరుల కేంద్రం వద్ద పెన్షన్ విద్రోహ దినం వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘ నాయకులు రాజేందర్, నర్సింహారెడ్డి, కృష్ణ, శ్రీను, నాగేశ్వర్‌రావు, శ్రీకాంత్, సాంబయ్య, నరేష్, కృష్ణమూర్తి, యాదయ్య, వెంకటేశం, సురేష్, నర్సింలు, రాజు, పవన్ తదితరులున్నారు.



మిరుదొడ్డిలో 'పెన్షన్ విద్రోహ దినం' వాల్‌పోస్టర్లను విడుదల చేస్తున్న టీపీటీఎఫ్ నాయకులు

వాడవాడలా కొలువుదీరిన గణనాథుడు

• **ఘనంగా ప్రారంభమైన గణేశ్ నవరాత్రోత్సవాలు**
• **భక్తిప్రపత్తులతో చవితి పర్వదిన వేడుకలు**
• **ఆకట్టుకుంటున్న మండపాలు**
• **ప్రజాప్రతినిధులు, నాయకుల ప్రత్యేక పూజలు**

చేర్యాల: వినాయక చవితి పండుగను శుక్రవారం చేర్యాల, కొమురవెల్లి మండలాల ప్రజలు భక్తిప్రపత్తులతో జరుపుకున్నారు. వాడవాడలా ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన మండపాల్లో గణేశుడి ప్రతిమలను ఏర్పాటుచేసి నవరాత్రోత్సవాలను ప్రారంభించారు. రకరకాల పూలు, పత్రితో పూజించి కుడుములు, ఉండ్రాళ్లను నైవేద్యంగా సమర్పించారు. తాము చేపట్టే కార్యాలకు ఎటువంటి విఘ్నాలు ఎదురవకుండా విజయాన్ని అందించాలని ప్రజలు వేడుకున్నారు. చేర్యాల పట్టణంతో పాటు పలు గ్రా మాల్లో మండపాల నిర్వాహకులు మట్టి వినాయక ప్రతిమలను నెలకొల్పారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

మల్లన్న ఆలయంలో

ప్రముఖ శైవక్షేత్రం కొమరవెల్లి మల్లికార్జునస్వామి ఆలయంలో గణపతి నవరాత్రోత్సవాలను ఘనంగా ప్రారంభించారు. వినాయక ప్రతిమను పల్లకిలో ఊరేగించి, ఆలయ మహామండపంలో ప్రతిష్ఠించారు. శాస్త్రోక్తంగా విశేష పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్లు రావుల సుదర్శనం, నీలశేఖర్, ఉద్యోగులు బత్తిని పోచయ్య, వైరాగ్యం జగదీశ్వర్, నర్సింహులు, వీరశైవ అర్చకులు పాల్గొన్నారు.





దుబ్బాకలో శ్రీరామసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహం, చేర్యాలలో మట్టి విగ్రహాల పంపిణి

మట్టి విగ్రహాల పంపిణి

పర్యావరణ పరిరక్షణ కోసం పలువురు సామాజిక దృక్పథంతో మట్టి గణపతి విగ్రహాలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. స్థానిక పాతబస్టాండు వద్ద జగదాంబ క్లాత్ ఎంపోరియం యాజమాని నలుమాసు లక్ష్మయ్య మట్టి విగ్రహాలు అందజేశారు. అలాగే ఎస్‌బీహెచ్ క్రాస్‌రోడ్డు వద్ద వికాస్ గ్రామర్ స్కూల్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాపర్తి రాజేశం, ఎలియాస్, వీరబత్తిని సత్యనారాయణ, అయితరాజు ఉదయ్ ప్రకాశ్, ఉప్పల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

తొగుటలో

తొగుట: మండలంలో శుక్రవారం వినాయక చవితి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ప్రధాన కూడళ్లు, ఆలయాల వద్ద నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని గణేశ్ మండపాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. గణపతి విగ్రహాలకు ప్రత్యేక పూజలు చేశారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

దుబ్బాక, మిరుదొడ్డిలో

దుబ్బాక/మిరుదొడ్డి: దుబ్బాక, మిరుదొడ్డి మండలాల్లో వినాయక నవరాత్రోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆయా గ్రామాల్లో నిర్వాహకులు మండపాలను అలంకరించి వినాయక విగ్రహాలను ఏర్పాటుచేసి, ప్రత్యేక పూజలు చేశారు.







తొగుటలో పాత పోలీసుస్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన మండపంలో కొలువుదీరిన వినాయకుడు, ఏటిగడ్డకిష్టాపూర్‌లో ముస్తాబు చేసిన వినాయక మండపం, కాన్గల్‌లోని మండపంలో ఏర్పాటు చేసిన విఘ్నేశ్వరుడి ప్రతిమ







చేర్యాలలో వినాయకుడికి పూజలు చేస్తున్న భక్తులు, ముస్త్యాలలో మట్టి గణపతికి పూజలు చేస్తున్న గ్రామస్థులు, కొమురవెల్లి మల్లన్న ఆలయంలో నవరాత్రోత్సవాలు

దుబ్బాకలో వ్యాసరచన పోటీలు

దుబ్బాక: పండిత్ దిన్‌దయాల్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా శనివారం బీజేవైఎం ఆధ్వర్యంలో దుబ్బాకలోని శ్రీచైతన్య డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు వ్యాసరచణ పోటీలను నిర్వహించారు. ఈసందర్భంగా బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్‌గౌడ్ మాట్లాడారు. పండిత్ దిన్‌దయాల్ నడిచిన మార్గంలో యువత నడవాలన్నారు. దిన్‌దయాల్ దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. ప్రతిఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో బీజేవైఎం నాయకులు నరేందర్, రమేష్‌రెడ్డి, ప్రవీన్, శివకుమార్, రవీందర్, శివశంకర్, వికాస్‌గౌడ్, మహేందర్ మనోజ్, వేణు, నవీన్, బోయ రాజశేఖర్, సత్యం, దేవరాజ్, బాచి పాల్గొన్నారు.



వ్యాసరచన పోటీలను నిర్వహిస్తున్న బీజేవైఎం నాయకులు

క్రికెట్ క్రీడాకారుడికి ఆర్థికసాయం

సిద్దిపేట టౌన్: పురగిరి క్షత్రియ పెరిక నవ సమాజ నిర్మాణ సమితి ఆధ్వర్యంలో క్రికెట్ క్రీడాకారుడు శరత్‌కుమార్‌వర్మకు మంత్రి హరీశ్‌రావు చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ శరత్‌కుమార్ క్రికెట్‌లో మరింత ముందుకెళ్లాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో పెరిక నవ సమాజ నిర్మాణ సమితి అధ్యక్షుడు లక్కరసు ప్రభాకర్‌వర్మ, సభ్యులు అమ్మగారి రఘు, కంటెం రాజు, శ్రీరాం, అంజయ్య, లింగం, నరేందర్, భూసాని శ్రీనివాస్, పిన్నం కిషన్, వెంకటేశం, దొంగరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ స్కూల్‌లో ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ

సిద్దిపేట టౌన్: స్థానిక నేతాజీ పబ్లిక్ స్కూల్‌లో ఓపెన్ పదో తరగతి, ఇంటర్‌లో చేరాలనుకునే విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని ఆ స్కూల్ హెచ్‌ఎం సుభాష్ తెలిపారు. వివరాలకు 9866231122 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని కోరారు.

మణికంఠ కాలనీ నూతన కమిటీ ఎన్నిక

సిద్దిపేట అర్బన్: పట్టణంలోని కుషాల్ నగర్‌లో మణికంఠ కాలనీ అభివృద్ధికి ఆ కాలనీవాసులు నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ఆ కమిటీ కార్యదర్శి లింగపల్లి శ్రీనివాస్ తెలిపారు. శనివారం కాలనీలో జరిగిన సమావేశంలో కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా చంద్లాపురం భూపతి, అధ్యక్షుడిగా పెర్క కిషన్, ప్రధాన కార్యదర్శిగా లింగంపల్లి శ్రీనివాస్, కోశాధికారిగా నక్క నర్సింలు, ఉపాధ్యాక్షుడిగా ఎర్ర బాల్‌లింగం ఎన్నికయ్యారు. కాలనీలో మోరీలు, తాగునీటి సమస్య, సీసీరోడ్డు నిర్మాణం వంటి అభివృద్ధి పనులను సాధించుకోవడానికి ఈ కమిటీ పనిచేస్తుందని ఆయన చెప్పారు.

కేజీబీవీ టీచర్ల, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

సిద్దిపేట టౌన్: కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయాల్లో పనిచేస్తున్న స్పెషల్ టీచర్లు, కాంట్రాక్టు రెసిడెసిడెన్షియల్ టీచర్లు, సిబ్బందిని రెగ్యూలర్ చేసి, వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు టీఎస్‌యూటీఎఫ్ ప్రతినిధులు యాదగిరి, క్రిష్ణ, నగేశ్, శ్రీకాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

నేడు సిద్దిపేటలో పీఆర్టీయూ జిల్లా కార్యవర్గ సమావేశం

సిద్దిపేట రూరల్: పీఆర్టీయూ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని ఆదివారం సిద్దిపేటలోని కొండ భూదేవి గార్డెన్‌లో నిర్వహిస్తున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి, ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీలు, మాజీ ఎమ్మెల్సీ మోహన్‌రెడ్డి, రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు హాజరవుతారని తెలిపారు. జిల్లాలోని మండలాల కమిటీ నాయకులు, పీఆర్టీయూ సభ్యులు హాజరుకావాలని వారు కోరారు.

ప్రజా సమస్యలను తెలిపితే కేసులా?

- బెదిరింపులతో ఉద్యమాన్ని ఆపలేరు
- అక్రమ కేసులను ఎత్తివేయాలి
- సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గోపాలస్వామి



సమావేశంలో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు

సిద్దిపేట అర్బన్: టీఆర్ఎస్ పాలనలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళితే సమాధానం చెప్పలేక అధికార పార్టీ నాయకులు పోలీసులను రెచ్చగొట్టి ప్రతిపక్ష పార్టీల నేతలపై అక్రమ కేసులు పెడుతున్నారని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు గోపాలస్వామి అన్నారు. శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మద్దూరు మండలంలో ప్రజల సమస్యలను పరిష్కరించమని సీపీఎం పార్టీవారు అడిగితే టీఆర్ఎస్ పార్టీ నాయకులు దాడులు చేస్తూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. దాడికి పాల్పడిన వారిని వదిలేసి సమస్యల పరిష్కారానికి శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న సీపీఎం, టీడీపీ, కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేసి తప్పుడు కేసులు పెట్టడం ఎంతవరకు న్యాయమని గోపాలస్వామి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మద్దూరు మండలంలోని సమస్యలను పరిష్కరించకుండా ప్రతిపక్ష నాయకులపై పోలీసు జులుం చూపుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ సమావేశంలో సీపీఎం నాయకులు దాసరి కళావతి, రేవంత్, గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

29 నుంచి 'కలాం సందేశ వాహిని' పర్యటన

- వాసవీ క్లబ్, అమర్‌నాథ్ అన్నదాన సేవాసమితి, చిన్మయ మిషన్ ప్రతినిధులు

సిద్దిపేట టౌన్: భారత మాజీ రాష్ట్రపతి, స్వర్గీయ ఏపీజే అబ్దుల్‌కలాం ఆశయ సాధనకు విజన్ 2020లో భాగంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ 'కలాం సందేశ వాహిని'ని ప్రారంభించారని వాసవీ క్లబ్, అమర్‌నాథ్ అన్నదాన సేవాసమితి, చిన్మయ మిషన్ ప్రతినిధులు తెలిపారు. శనివారం స్థానిక రావిచెట్టు హనుమాన్ ఆలయం వద్ద వారు విలేకరులతో మాట్లాడారు. కలాం సందేశ వాహినిలో భాగంగా ఆగస్టు 29 నుంచి చిన్మయ యూనివర్సిటీ, హజ్ ఆఫ్ కలాం సంయుక్త ఆధ్వర్యంలో సిద్దిపేటలో పర్యటిస్తారని తెలిపారు. ఆ రోజు ఉదయం 8 నుంచి రాత్రి 8 గంటల వరకు సిద్ధార్థ హైస్కూల్, ఇందూరు ఇంజనీరింగ్ కళాశాల, ఎస్ఆర్‌కే స్కూల్, సాయంత్రం 6 నుంచి 8 గంటల వరకు రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవన్‌లో పర్యటిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున ప్రజలు హాజరై విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో చిన్మయ మిషన్, రావిచెట్టు హనుమాన్ చారిటబుల్ ట్రస్టు, అమర్‌నాథ్ అన్నదాన సేవాసమితి, వాసవీ క్లబ్, మైత్రి క్లబ్, రైస్ మిల్లర్స్ అసోసియేసన్ ప్రతినిధులు, ఉషా చైతన్య, వేణుగోపాల్, అంజయ్య, ఆకుల అంజయ్య, సిద్ధేశ్వర్, విజయకుమార్, మాంకాల నవీన్, శివ్వ శ్రీనివాస్, యాద శ్రీనివాస్ పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న సంఘాల ప్రతినిధులు

ఘనంగా సర్వాయి పాపన్న జయంతి వేడుకలు

చేర్యాల: గౌడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శనివారం చేర్యాల మండలం దొమ్మాట, ముస్త్యాల గ్రామాల్లో సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం నాయకులు పాపన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రభుత్వం అధికారికంగా పాపన్న జయంతిని నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో దొమ్మాట సర్పంచ్ నడిమింటి శ్రీనివాస్, ఎంపీటీసీలు బొలుగం రామస్వామి, బొమ్మగాని రవిచందర్, నాయకులు సుంకరి మల్లేశం, ముత్యం నర్సింహులు, మాచర్ల ఆంజనేయులు, తాళ్లపల్లి లింగం, బొలుగం సత్యనారాయణ, మేరుగు కృష్ణ, బుడిగె గురువయ్య, మేరుగు శ్రీను, ఆకుల కనకయ్య, గుడాల చంద్రయ్య, బూరగోని శ్రీనివాస్, ఆకుల రాజేశ్, కీసరి మల్లేశం తదితరులు పాల్గొన్నారు.


పాపన్న చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

'తపాస్‌పల్లి' మత్తడి కట్టపై 'రెయిలింగ్' ఏర్పాటుచేయాలి

- బీజేవైఎం మండలాధ్యక్షుడు పచ్చిమడ్ల స్వామి

చేర్యాల: కొమురవెల్లి మండలంలోని తపాస్‌పల్లి రిజర్వాయర్ మత్తడి కట్టపై రెయిలింగ్ ఏర్పాటుచేసి రక్షణ కల్పించాలని బీజేవైఎం మండలాధ్యక్షుడు పచ్చిమడ్ల స్వామి ప్రభుత్వాన్ని కోరారు. శనివారం బీజేవైఎం నాయకులు ఆ రిజర్వాయర్ కట్టను సందర్శించి మత్తడి ప్రదేశాన్ని పరిశీలించారు. గతంలో ఏర్పాటుచేసిన ఇనుప రెయిలింగ్ పాడైపోవడంతో ప్రమాదకరంగా మారిందన్నారు. పర్యాటకులు నీటిని గమనించే ఆనందంలో జారిపడే ప్రమాదం ఉన్నందున అధికారులు నిర్లక్ష్యం వీడి రెయిలింగ్ ఏర్పాటుచేయాలని వారు విజ్ఞప్తి చేశారు.


మత్తడిని పరిశీలిస్తున్న బీజేవైఎం నాయకులు

గణపతి మండపాల వద్ద మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక పూజలు

సిద్దిపేట కల్చరల్: వినాయక చవితి సందర్భంగా సిద్దిపేటలో నెలకొల్పిన పలు గణపతి మండపాల వద్ద శుక్రవారం రాత్రి మంత్రి హరీశ్‌రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు. 5వ వార్డులో ఏర్పాటు చేసిన గణేషుడి విగ్రహం వద్ద 12 అడుగుల అగర్‌బత్తిని ఆయన వెలిగించారు. ఈ సందర్భంగా ప్రజలు సుఖశాంతులతో జీవించాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండి రైతుల్లో ఆనందం వెల్లివిరియాలని ఆయన గణపతిని పూజించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్ మచ్చ వేణుగోపాల్‌రెడ్డి, శేష తదితరులు పాల్గొన్నారు.


12 అడుగుల అగర్‌బత్తిని వెలిగిస్తున్న మంత్రి హరీశ్‌రావు

సమస్యలు పట్టని వార్డెన్లపై చర్యలు తీసుకోవాలి

- ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట డివిజన్ కన్వీనర్ బొనాల వర్మ

సిద్దిపేట రూరల్: నిరుపేద పిల్లలు చదువుకునే ప్రభుత్వ సంక్షేమ వసతిగహాల్లో వార్డెన్లు సమస్యలు పట్టించుకోవడం లేదని ఏఐఎస్ఎఫ్ సిద్దిపేట డివిజన్ కన్వీనర్ బొనాల వర్మ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం ఆయన సిద్దిపేటలో విలేకరులతో మాట్లాడుతూ వార్డెన్లు స్థానికంగా నివాసం ఉండటం లేదని, వారంలో ఒకరోజు మాత్రమే హాస్టళ్లకు వెళ్తున్నారన్నారు. మెనూ మారినప్పటికీ ఇంకా పాత మెనూ ప్రకారమే విద్యార్థులకు భోజనం వడ్డిస్తున్నారని ఆరోపించారు. కొన్ని వసతిగృహాల్లో ఇప్పటివరకు దుప్పట్లు, గ్లాసులు, ప్లేట్లు ఇవ్వలేదన్నారు. మరుగుదొడ్లు శుభ్రంగా లేకపోవడంతో విద్యార్థులు కాలకృత్యాలకు బయటకు వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని వర్మ తెలిపారు. వార్డెన్లు స్థానికంగా నివాసం లేనందున విద్యార్థులు రాత్రివేళల్లో బయట తిరుగుతున్నారని చెప్పారు. ఉన్నతాధికారులు స్పదించి వార్డెన్లపై చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజు, నవీన్, సుధాకర్, సంపత్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామసేవకులకు సన్మానం


గ్రామసేవకుడిని సన్మానిస్తున్న సర్పంచ్, అక్షర సేద్యం వ్యవస్థాపకుడు

చిన్నకోడూరు: విశ్వమాత మదర్ థెరిస్సా జయంతిని పురస్కరించుకుని శనివారం రామునిపట్ల గ్రామంలో 'అక్షర సేద్యం పౌండేషన్' ఆధ్వర్యంలో సర్పంచ్ వర్కోలు లావణ్యరాజలింగం గ్రామసేవకులను శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామసేవకుల సేవలు వెలకట్టలేనివన్నారు. కార్యక్రమంలో అక్షరసేద్యం పౌండేషన్ వ్యవస్థాపకుడు బైతి దుర్గయ్య, నాయకులు రాజలింగం, బొల్లం సతీష్‌కుమార్, బైతి శంకర్, కర్రె మాణిక్యం, చింతల బుచ్చయ్య, వినోద్ పాల్గొన్నారు.

మిట్టపల్లిలో 'మ్యాక్స్‌క్యూర్' ఉచిత వైద్యశిబిరం

సిద్దిపేట అర్బన్: మండలంలోని మిట్టపల్లి గ్రామంలో మ్యాక్స్‌క్యూర్ (కరీంనగర్)హాస్పిటల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. 240 మంది వైద్యపరీక్షలు చేయించుకోవడానికి వచ్చారని, వారికి ఉచితంగా బీపీ, షుగర్, ఈసీజీ వంటి పరీక్షలు చేసినట్లు మ్యాక్స్‌క్యూర్ హాస్పిటల్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ తిరుపతి తెలిపారు. ఆరోగ్య సమస్య ఉన్నవారికి మందులు అందజేశామన్నారు. మ్యాక్స్‌క్యూర్ హాస్పిటల్‌లో ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్, ఈఎస్ఐ, హెల్త్‌కార్డులపై వైద్య అందిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ వైద్యశిబిరంలో వార్డు సభ్యులు, నర్సింలు, టీఆర్ఎస్ నాయకులు మల్లారెడ్డి, శ్రీనివాస్, కనకయ్య పాల్గొన్నారు.


ఉచిత వైద్యశిబిరంలో పాల్గొన్న గ్రామస్థులు





పూజలు చేస్తున్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్

గణనాథుడికి మాజీ ఎంపీ 'పొన్నం' పూజలు

హుస్నాబాద్: పట్టణంలోని మేడిబావి వీధిలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన గణనాథుడికి శనివారం మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పూజలు చేశారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం నాయకులు పొన్నం ప్రభాకర్‌ను సన్మానించారు. ఆయనవెంట డీసీసీ అధికార ప్రతినిధి కేడం లింగమూర్తి, సింగిల్‌విండో ఛైర్మన్ బొలిశెట్టి శివయ్య, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, కాంగ్రెస్ జిల్లా నాయకులు కోమటి సత్యనారాయణ, చిత్తారి రవీందర్, పచ్చిమట్ల సంపత్, డాక్టర్ అక్కు శ్రీనివాస్, వాల నవీన్‌రావు, బొల్లి శ్రీనివాస్ తదితరులున్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

హుస్నాబాద్: పట్టణంలో మృతి చెందిన జిల్లా పెద్ద వీరేశం, పూదరి రేణుక కుటుంబ సభ్యులను పొన్నం ప్రభాకర్ పరామర్శించారు.

అక్కన్నపేటలో

అక్కన్నపేట: అక్కన్నపేటలో ఇటీవల మృతి చెందిన బీటెక్ విద్యార్థి బుడిమె మహేశ్ కుటుంబీకుల్ని శనివారం పొన్నం ప్రభాకర్ పరామర్శించారు. ఆయనవెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యాల సంజీవరెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు ఆకుల వెంకట్, కాసర్ల అశోక్‌బాబు, నాయకులు బొల్లి శ్రీనివాస్, లింగమూర్తి, అయిలయ్య, వాసు తదితరులున్నారు.

'గీత' కార్మికుడికి తీవ్రగాయాలు

కోహెడ: మండలంలోని తంగళ్లపల్లి గ్రామానికి చెందిన పిల్లి కిష్టయ్య గౌడ్ అనే గీత కార్మికుడు శనివారం తాటిచెట్టుపై నుంచి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. రోజు మాదిరిగానే కిష్టయ్య తాటి చెట్టు ఎక్కి దిగుతుండగా జారి కింద పడ్డాడు. చేతికి, కాలుకు తీవ్రగాయాలయ్యాయి. 108 వాహనంలో చికిత్స నిమిత్తం కిష్టయ్యగౌడ్‌ను సిద్దిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రభుత్వం ఆదుకోవాలని గౌడ సంఘం అధ్యక్షుడు పచ్చిమట్ల శ్రీనివాస్‌గౌడ్, పిల్లి సంపత్‌కుమార్‌గౌడ్ కోరారు.

'బస్సు సర్వీసును పునరుద్ధరించాలి'

కోహెడ: హుస్నాబాద్, కోహెడ మీదుగా బెజ్జంకికి నడిచే మినిబస్సు సర్వీసును పునరుద్ధరించాలని హుస్నాబాద్ డిపో మేనేజర్ సురేష్‌చౌహాన్‌కు తంగళ్లపల్లి సర్పంచ్ నాగేశ్వరిశ్రీకాంత్, గ్రామస్థులు శనివారం వినతిపత్రం సమర్పించారు. రెండు రోజుల క్రితం తంగళ్లపల్లిలో డ్రైవర్‌తో గొడవ పడడం బాధాకరమని ఆ వినతిలో పేర్కొన్నారు. ఆదివారం నుంచి బస్సు సర్వీసును ప్రారంభిస్తామని డిపో మేనేజర్ హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు.

'మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి'

హుస్నాబాద్‌రూరల్: సెప్టెంబర్‌లోగా వందశాతం మరుగుదొడ్ల నిర్మాణాలు పూర్తి చేసి హుస్నాబాద్‌ను జిల్లాలో ఆదర్శంగా నిలపాలని ఇందు కోసం మహిళా సంఘాల ప్రతినిధులు కృషి చేయాలని ఎంపీడీవో కొత్త అశోక్‌రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఐకేపీ కార్యాలయంలో మహిళా సంఘాల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సంఘాల ప్రతినిధులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఏపీఎం రాజు తదితరులు పాల్గొన్నారు.

'ప్రజా సమస్యలపై నిలదీస్తే కేసులా?'

బెజ్జంకి: సమస్యలను ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన వారిపై అక్రమ కేసులు పెడతారా అని సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్ మండిపడ్డారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మద్దూర్ మండలంలో అనేక గ్రామాల్లో రోడ్డు, తాగు నీటి కరెంట్ సమస్యలు ఉన్నాయని అధికారుల, ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా స్పందించకపోవడంతో మండల సర్వసభ్య సమావేశంలో ప్రజలు తమ సమస్యలను తెలిపేందుకు వస్తే టీఆర్ఎస్ నాయుకులు వారి మీద దాడి చేయడమే కాక మద్దతు తెలిపిన సీపీఎం, టీడీపీ, కాంగ్రెస్ నాయకులపై కేసులు నమోదు చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రత్యక్షంగా ఉన్న పోలీసులు గొడవ చేసిన నాయకులను వదిలేసి ప్రతి పక్ష నాయకులపై కేసులు నమోదు చేయడం సిగ్గు చేటు అన్నారు. అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేసి వారిని విడుదల చేయాలని లేని పక్షంలో ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు బోనగిరి లింగం, సంపత్, ప్రధాకర్, అశోక్ పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి: ఎంపీపీ

అక్కన్నపేట: పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని ఎంపీపీ భూక్య మంగ సూచించారు. శనివారం మండలంలోని నందారం, పోతారం(జే) గ్రామాల్లో హరితహారం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటి వద్ద, వ్యవసాయ బావుల వద్ద మొక్కలు నాటుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కొత్త అశోక్‌రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ లింగాల సాయన్న, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాక నారాయణ, సర్పంచ్‌లు కర్ర సత్యవతి, ఎంపీటీసీ భాస్కర్ నాయక్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



మొక్కను నాటుతున్న ఎంపీపీ, ఎంపీడీవో

మహిళ మెడలో నుంచి గొలుసు చోరీ

హుస్నాబాద్: భర్త బహిర్భూమికి వెళ్లడంతో రోడ్డు పక్కన తన కొడుకుకు పాలు తాగించడానికి కూర్చున్న మహిళ మెడలో నుంచి ముఖాలకు మాస్కులు ధరించి బైక్‌పై వచ్చిన ఇద్దరు దొంగలు 37.5 గ్రాముల బంగారు గొలుసును ఎత్తుకెళ్లారు. ఈ సంఘటన శనివారం మధ్యాహ్నం కరీంనగర్ రోడ్డులోని సబ్‌స్టేషన్ వద్ద జరిగింది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం కోహెడ మండలం పోరెడ్డిపల్లికి చెందిన కవ్వంపల్లి రేణుక తన తల్లిగారి గ్రామమైన తిమ్మాపూర్ మండలం పర్లపల్లి నుంచి భర్త సత్యనారాయణతో బైక్‌పై పోరెడ్డిపల్లికి వెళ్తుంది. సబ్‌స్టేషన్ సమీపంలోకి రాగానే బైక్‌ను నిలిపి భర్త సత్యనారాయణ బహిర్భూమికి వెళ్లాడు. రేణుక రోడ్డు పక్కన కూర్చొని తన కుమారుడికి పాలు తాగిస్తుంది. ఇంతలోనే ముఖాలకు మాస్కులు ధరించిన ఇద్దరు యువకులు పల్సర్ బైక్‌పై వచ్చి ఆమె మెడలో నుంచి గొలుసును దొంగిలించి బైక్‌పై పరారయ్యారు. బైక్‌కు నెంబర్ లేదని, స్టైల్ అని రాసి ఉన్నదని రేణుక తెలిపింది. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంజయ్ తెలిపారు.



చంటిపాపతో బాధితురాలు రేణుక

గిరిజన భవనం ప్రకటనతో సంబురాలు

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ పట్టణంలో రూ. కోటితో గిరిజన కమ్యూనిటీ భవనంతోపాటు హుస్నాబాద్‌లో గిరిజన సంక్షేమ శాఖ అధికారి కార్యాలయం నిర్మిస్తామని మంత్రి హరీశ్‌రావు ప్రకటించడంతో శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భూక్య మంగ అధ్వర్యంలో గిరిజనులు స్వీట్లు పంచుకుని సంబరాలు నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన ఉపాధ్యాయ సంఘం నాయకులు భూక్య శ్రీనివాస్, కిషన్‌నాయక్, శంకర్‌నాయక్, భిక్షపతి, రమేష్ నాయక్ పాల్గొన్నారు.



సంబురాల్లో ఎంపీపీ, గిరిజన నాయకులు

హరీశ్‌రావు చిత్ర పటానికి క్షీరాభిషేకం

హుస్నాబాద్ టౌన్: తన్నీరు హరీష్‌రావు, రాజ్యసభ సభ్యులు కెప్టెన్ లక్ష్మికాంతారావు, ఎంపి వినోద్‌కుమార్, ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ చిత్ర పటాలకు హుస్నాబాద్ గిరిజన సంఘం నాయకులు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో క్షీరాభిషేకం చేశారు.

జాతీయస్థాయి కరాటే పోటీలకు హుస్నాబాద్ విద్యార్థులు

హుస్నాబాద్ టౌన్: హైదరాబాద్‌లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించే జాతీయ స్థాయి కరాటే పోటీలకు హుస్నాబాద్ పట్టణానికి చెందిన సీవీ రామన్ పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల కరస్పాండెంట్ కాయిత నారాయణరెడ్డి తెలిపారు. హరిచందన, భువనేశ్వర్, యశ్వంత్, అశ్విత్‌తేజ, శరణ్యలు ఎంపికైనట్లు తెలిపారు. కార్యక్రమంలో శిక్షకులు ధర్మపురి శ్రీనాత్ తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కరస్పాండెంట్

'క్రీడోత్సవాల్లో విద్యార్థులు ప్రతిభ చాటాలి'

మద్దూరు: స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో అండర్ 17, అండర్ 14 విభాగంలో నిర్వహించే పాఠశాల స్థాయి క్రీడోత్సవాల్లో ప్రతిభచాటి జాతీయ స్థాయికి ఎదగాలని ఇన్‌చార్జి మండల విద్యాశాఖాధికారి మొగుళ్ల నర్సింహారెడ్డి విద్యార్థులకు సూచించారు. శనివారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో నిర్వహించిన విద్యార్థుల ఎంపిక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అండర్ 14 విభాగంలో కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీలకు ఆరు జట్లు, అండర్ 17 విభాగంలో ఆరు జట్లను ఎంపిక చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పీడీ కుమార్, పీఈటీలు ఇంతియాజ్, విష్ణు, కోచ్ మల్లేశం, సురేందర్, కస్తూర్బా పాఠశాల పీఈటీ శైలజ, ఇన్‌చార్జి హెచ్‌ఎం వేదవతి పాల్గొన్నారు.

పాఠశాలలో తనిఖీ

పాఠశాలలో శనివారం నర్సింహారెడ్డి తనిఖీ చేశారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా అని విద్యార్థులను అడిగారు. అనంతరం మాట్లాడుతూ క్రీడోత్సవాల్లో పాల్గొనాలని విద్యార్థులకు సూచించారు.

సెప్టెంబర్ 1 ఉద్యోగుల పాలిట చీకటి దినం: టీసీపీఎస్ఈఏ

కోహెడ: సెప్టెంబర్ 1 సీపీఎస్ ఉద్యోగులకు చీకటి దినం అని టీసీపీఎస్ఈఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ అన్నారు. సీపీఎస్ విధానానికి వ్యతిరేకంగా సెప్టెంబర్ 1న కలెక్టరేట్ల వద్ద నల్లబ్యాడ్జీలు ధరించి నిర్వహించనున్న ధర్నా పోస్టర్‌ను శనివారం కోహెడలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ 2004 సెప్టెంబర్ 1 సీపీఎస్ విధానం అమల్లోకి వచ్చి ఉద్యోగుల పాలిట శాపంగా మారిందన్నారు. సిద్దిపేట కలెక్టరేట్ వద్ద సెప్టెంబర్ 1న ధర్నా చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు బుడుగు రాజే ందర్, జిల్లా ఉపాధ్యాక్షులు చేరాల తిరుపతి, పచ్చిమట్ల అనిల్, పాము చంద్రశేఖర్, జాలిగం బాబు, ఫరీద్ పాల్గొన్నారు.

'సీపీఎస్ అంతం తపాస్ పంతం'



నిరసన తెలుపున్న తపాస్ నేతలు

కోహెడ: కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు చేయడమే తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం పంతమని తపాస్ జిల్లా అధ్యక్షుడు రిక్కల రవీందర్‌రెడ్డి అన్నారు. కోహెడలో నిర్వహించిన తపాస్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సెప్టెంబర్ 1న చేపట్టే ధర్నాకు సాముహిక సెలవులు పెట్టి ప్రభుత్వానికి నిరసన తెలుపాలన్నారు. కార్యక్రమంలో సింగోజు జనార్ధన్, తిరుపతి, మండలాధ్యక్ష ప్రధాన కార్యదర్శులు దేవేందర్‌రావు, రాజిరెడ్డి, సీహెచ్ వెంకటేశ్వర్లు, సంపత్‌కుమార్, కిష్టారెడ్డి, సత్యానంద్, ధర్మయ్య పాల్గొన్నారు.

'సంఘటితంగా పోరాడుదాం'

బెజ్జంకి: సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించేంత వరకు సంఘటితంగా పోరాడుతామని ఎస్టీయూ మండలాధ్యక్షుడు వడ్లకొండ శ్రీనివాస్ అన్నారు. సీపీఎస్ రద్దుకు 28వ తేదీన నిర్వహించే ర్యాలీ విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, గుండా శ్రీనివాస్ పాల్గొన్నారు.

'సీపీఎస్ రద్దుకు ఉద్యమించండి'

హుస్నాబాద్: సీపీఎస్ రద్దు కోసం ఉద్యమించాలని జాక్టో డివిజన్ నాయకుడు గంగిశెట్టి మహేందర్ కోరారు. శనివారం హుస్నాబాద్‌లో జరిగిన జాక్టో (ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యచరణ సమితి) సమావేశంలో ఆయన మాట్లాడారు. 28న సిద్దిపేటలో నిర్వహించే నిరసన ప్రదర్శనకు ఉద్యోగులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు వడ్డెపల్లి మల్లేశం, గాంధీ, సిద్దిరాములు, రవీందర్, భిక్షపతి పాల్గొన్నారు.

'ధర్నాను విజయవంతం చేయండి'

హుస్నాబాద్: 28వ తేదీన నిర్వహించే కేజీబీవీ ఉపాధ్యాయ, ఉద్యోగుల ధర్నాను విజయవంతం చేయాలని యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి తిరుపతి శనివారం విలేకరుల సమావేశంలో కోరారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

అక్కన్నపేట: కుందన్‌వానిపల్లికి చెందిన పొన్నాల దుర్గయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబానికి ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ ప్రకటించిన రూ. 4వేలను మార్కెట్ ఛైర్మన్ లింగాల సాయన్న, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మ్యాక నారాయణ శనివారం అందించారు.

గజ్వేల్‌లో సినిమాలు

సంతోష్	పిదా
యాదగిరి	నేనే రాజు నేనే మంత్రి తూఫాన్
వెంకటేశ్వర	జయ జానకి నాయక



వీధిలో వరినాట్లు వేసి నిరసన తెలుపుతున్న కాలనీవాసులు

వీధిలో వరినాట్లు వేసి నిరసన

రాయపోల్: రాయపోల్‌లోని ఎస్సీ కాలనీలో చినుకు పడితే చాలు చిత్తడిగా మారుతున్నది. ఇటీవల గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే కాలనీలో వెంటనే సీసీ రోడ్డు వేయాలని స్థానిక సర్పంచ్‌కు సూచించారు. అయినప్పటికీ సీసీ రోడ్డు వేయకపోవడంతో ఇటీవల కురిసిన వర్షానికి రోడ్లంతా బురదమయంగా మారింది. దీంతో పలువురు కాలనీ వాసులు శనివారం రోడ్డుపై వారినాట్లేసి నిరసన తెలిపారు. వెంటనే సీసీ రోడ్డును వేయాలని డిమాండ్ చేశారు.

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ



దొమ్మాటలో సర్పంచ్ మోహన్‌రావును పరామర్శిస్తున్న ఎమ్మెల్యే

రాయపోల్: దుబ్బాక ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి శుక్రవారం దౌల్తాబాద్ మండలంలో పర్యటించారు. ఇటీవల దొమ్మాటకు చెందిన గన్నమనేని గంగమ్మ ఆకస్మికంగా మృతిచెందగా ఆమె కుమారుడు సర్పంచ్ మోహన్‌రావును పరామర్శించారు. దౌల్తాబాద్‌కు చెందిన నర్సమ్మ అనారరోగ్యంతో మృతిచెందగా ఆమె కుమార్తె శేర్‌పల్లిబందారం సర్పంచ్ నవనీతను పరామర్శించారు. ఇటీవల రోడ్డుప్రమాదంలో గాయపడిన పులిమామిడి సర్పంచ్, విలేకరి రాజగోపాల్‌ను పరామర్శించారు. ఎమ్మెల్యేవెంట పార్టీ మండలాధ్యక్షుడు, సర్పంచ్ రణం శ్రీనివాస్‌గౌడ్, దౌల్తాబాద్ సర్పంచ్ ఆదివేణుగోపాల్, నాయకులు రహీమొద్దీన్, భద్రయ్య, అంజి తదితరులున్నారు.

'స్కూల్‌గేమ్స్' విజేతలకు బహుమతులు

ములుగు: శరీర దారుఢ్యం పెంచుకునేందుకు, మానసికోల్లాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని ఎంఈవో వెంకటేశ్వర్‌గౌడ్ అన్నారు. శనివారం ములుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాపోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ యేడు కూడా పోటీలను ఘనంగా నిర్వహించామన్నారు. మండలంలోని 9జిల్లా పరిషత్, 4ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారని తెలిపారు. కాగా ఈ పోటీల్లో బాలుర ఖోఖో సీనియర్స్‌లో ములుగు జిల్లా పరిషత్ పాఠశాల ప్రథమ బహుమతి, క్షీరసాగర్ పాఠశాల ద్వితీయ బహుమతి, బాలుర జూనియర్స్ ఖోఖోలో స్వామి వివేకానంద పాఠశాల ప్రథమ, క్షీరసాగర్ పాఠశాల ద్వితీయ బహుమతులు సాధించగా, బాలికల ఖోఖో సీనియర్స్‌లో ములుగు గురుకుల పాఠశాల ప్రథమ బహుమతి, ములుగు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ బహుమతి, బాలికల జూనియర్ విభాగంలో క్షీరసాగర్ ప్రథమ, స్వామి వివేకానంద పాఠశాల ద్వితీయ బహుమతులు సాధించాయి. కార్యక్రమంలో సర్పంచ్ తీగుల్ల కైలాసం, ప్రధానోపాధ్యాయులు కల్పన, యాదగిరి, ఉపాధ్యాయులు భాస్కర్‌రెడ్డి, సిద్దిరాంరెడ్డి పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ యువగర్జన

రాయపోల్: రాయపోల్‌లో ఆదివారం యువగర్జన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు దౌల్తాబాద్, రాయపోల్ మండలాల కాంగ్రెస్ అధ్యక్షులు దశరథరెడ్డి, రాజిరెడ్డి తెలిపారు. ఉదయం 8గంటలకు దౌల్తాబాద్‌లో పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం బైక్ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. తిమ్మక్‌పల్లిలో పార్టీ జెండావిష్కరించి, ఉదయం 10గంటలకు రాయపోల్‌లో కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతాలక్ష్మారెడ్డి, మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జి శ్రావణ్‌కుమార్‌రెడ్డి పాల్గొంటారని తెలిపారు. కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం వారు చేయాలని కోరారు.

వాడవాడలా కొలువుదీరిన గణపయ్యలు

- **గ్రామగ్రామానా మండపాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించిన భక్తులు**

గజ్వేల్: వినాయకచవితి వేడుకలను గజ్వేల్ పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. వాడవాడలా వినాయకుడి ప్రతిమలను ప్రతిష్ఠించి పూజలు నిర్వహించారు. భక్తులు గణపయ్యకు బిల్వం, పత్రి, పూలు, పండ్లు సమర్పించడంతో పాటు ఉండ్రాళ్లు సమర్పించి పండుగను ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంతో పాటు మండలంలో ఆయా యువజన సంఘాల ఆధ్వర్యంలో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. నగరపంచాయతీ పరిధిలోని సంగుపల్లిలో మహంకాళీ కిషన్ గడ్డితో తయారు చేసిన 22అడుగుల చోటాభీమ్ ఆకృతి గల విగ్రహం ఆహూతులను ఆకర్శించింది. శివాలయం వీధిలో ఏర్పాటు చేసిన గణపయ్య వద్ద జీపీఎస్పీ వైస్‌చైర్‌పర్సన్ దుంబాల అరుణాభూపాల్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కాగా ఈ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

దౌల్తాబాద్, రాయపోల్ మండలాల్లో

రాయపోల్: దౌల్తాబాద్, రాయపోల్ మండలాల్లో గణేశ్ నవరాత్రోత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వినాయక చవితి సందర్భంగా ఆయా గ్రామాల్లో మండపాలు ఏర్పాటు చేసి భక్తిశ్రద్ధలతో వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించారు. దౌల్తాబాద్ మండలంలో వందకు పైగా రాయపోల్ మండలంలో 50కిపైగా ఏర్పాటు చేశారు. కాగా గణేశ్ నవరాత్రోత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని దౌల్తాబాద్, రాయపోల్ ఎస్ఐలు మన్నె స్వామి, నర్సింలు సూచించారు.



వర్గల్‌లో ప్రతిష్ఠించిన మట్టి గణనాథుడు

పూజలందుకుంటున్న రాతి గణపతి

రాయపోల్‌లో వెలసిన రాతి గణపతికి భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తున్నారు. సుమారు రెండు శతాబ్దాల క్రితం ఈ గణనాథుడు వెలసి ఉండొచ్చని గ్రామస్థుల అంచనా. ఈ భారీ రాతి గణపతి ఆలయం ఎదుట ఉన్న ధ్వజస్తంభంపై రాసి ఉన్న ప్రాచీన లిపిని ఇంత వరకు ఎవ్వరూ గుర్తించలేదని గ్రామస్థుల ద్వారా తెలిసింది. ధ్వజస్తంభంపై ఉన్న వివరాలను పురావస్తు శాఖ వారు చదవగలిగితే ఆలయ సమగ్ర వివరాలు తెలిసే అవకాశమున్నది.

కొండపాకలో

కొండపాక: మండంలోని అన్ని గ్రామాల్లో వాడవాడలా వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు. బొబ్బాయిపల్లిలో ఎంపీటీసీ కోల సద్గుణ, మాజీ ఎంపీటీసీ మహేందర్, రవీందర్ తదితరులు పూజలు చేశారు. దుద్దెడలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ పెద్దంకుల శ్రీనివాస్, విశ్వ బ్రాహ్మణ సంఘం మండలాధ్యక్షుడు కమ్మరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

వర్గల్‌లో

వర్గల్: మండల కేంద్రమైన వర్గల్‌తో పాటు మండలంలోని పలు గ్రామాల్లో ప్రజలు వినాయక చవితి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఇంటింటికీ మామిడి తోరణాలు అలంకరించుకుని గణపయ్యకు నైవేద్యం సమర్పించి పూజలు చేశారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన మండపాల వద్ద భారీ వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో బాహుబలి గణనాథుడిని ప్రతిష్ఠించారు.



రాంసాగర్‌లో ప్రతిష్ఠించిన వినాయకుడు

'28న కలెక్టరేట్ ఎదుట ధర్నా'

గజ్వేల్: కేజీబీవీలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ టీచర్లు, ప్రత్యేకాధికారులు, ఇతర సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి 28న కలెక్టరేట్ ఎదుట టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు చంద్రారెడ్డి తెలిపారు. పట్టణంలోని యూటీఎఫ్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమానపనికి సమానవేతనం అందించాలని, ప్రసూతి సెలవులను మంజూరు చేయడంతో పాటు హెల్త్‌కార్డులను జారీ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాకు కేజీబీవీ ఉద్యోగులు, యూటీఎఫ్ నాయకులు హాజరుకావాలని పిలుపునిచ్చారు. ఆయన వెంట నాయకులు విఘ్నేశ్వర్‌రెడ్డి, సత్యనారాయణ, సుధాకర్, రవీందర్, సక్రియ, శ్రీనివాస్‌రెడ్డి, నిర్మల, వెంకటకిరణ్, రాంచంద్రం, రమేశ్, వెంకటేశం, కనకయ్య, భాస్కర్, నరసింహ తదితరులున్నారు.

అడవి పందుల దాడితో మొక్కజొన్న ధ్వంసం

వర్గల్: అడవి పందులు దాడి చేయడంతో రెండెకరాల మక్కజొన్న ధ్వంసమైన సంఘటన వర్గల్ మండలం అనంతగిరిపల్లిలో చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన రైతు కాయిత రాములుకు చెందిన పంటపై గత రాత్రి అడవి పందులు దాడి చేసి ధ్వంసం చేయడంతో పూర్తిస్థాయిలో దెబ్బతిన్నది. దీంతో రైతు రాములు కుటుంబం తీవ్ర ఆవేదనకు గురై ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరారు.



పందుల దాడితో ధ్వంసమైన మొక్కజొన్న

మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదాం

గజ్వేల్‌టౌన్: మట్టి వినాయకులను పూజించి పర్యావరణాన్ని కాపాడుదామని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ నగర పంచాయతీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అన్నారు. సేవా వలంటరీ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని హనుమాన్ ఆలయం చైర్మన్ మట్టి గణపతి విగ్రహాలతో పాటు ఒక మొక్కను కూడా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్గనైజేషన్ అధ్యక్షుడు నర్సింలు, ప్రతినిధులు సంతోష్, నరేశ్, కుమార్, శేఖర్, విజయ్, రాజు, శ్రీను, బాలు, వంశీ, సాత్విక్, నాగరాజు పాల్గొన్నారు.

భూసేకరణ ప్రక్రియ ప్రారంభం

కొండపాక: కొండపోచమ్మ కాల్వ నిర్మాణం కోసం కొండపాక మండలంలో భూసేకరణ ప్రక్రియ ప్రారంభించారు. మండలంలోని ముద్దపూర్ గ్రామానికి చెందిన సుమారు 120 ఎకరాల భూమి సేకరణ కోసం సంబంధిత కార్యాలయానికి అధికారులు నివేదికలు పంపించారు.

ఆగి ఉన్న లారీని ఢీకొట్టిన మరో లారీ

కొండపాక: ఆగి ఉన్న లారీని మరో లారీ వెనుక నుంచి ఢీకొట్టిన ఘటన కొండపాక మండలం దుద్దెడ సబ్‌స్టేషన్ వద్ద శనివారం రాత్రి జరిగింది. ప్రమాదంలో పంజాబ్ రాష్ట్రానికి చెందిన రన్‌బీర్‌సింగ్(45), జయదేవం(45)లకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108 అంబులెన్స్‌లో సిద్దిపేట జిల్లా ఆస్పత్రికి తరలించారు.

కుక్కల దాడిలో ఇద్దరికి గాయాలు

రాయపోల్: వీధి కుక్కల దాడిలో ఇద్దరు బాలురు గాయపడిన సంఘటన శుక్రవారం రాయపోల్ మండలం టెంకంపేట గ్రామంలో జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. గ్రామానికి చెందిన శౌరిస్వామి కుమారుడు రాజు(6) ఆడుకుంటుండగా ఊర కుక్క దాడిచేసి గాయపర్చడంతో ఉస్మానియా ఆసుపత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించారు. కాగా.. అదే గ్రామానికి చెందిన దరశనం రాజయ్య కుమారుడు చరణ్‌ను కూడా కుక్కలు కరవడంతో ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు.

ఘనంగా మథర్‌థెరిస్సా జయంతి

జగదేవ్‌పూర్: జగదేవ్‌పూర్‌లోని ఎస్వీఎన్, శ్రీచైతన్య పాఠశాలల్లో మథర్‌థెరిస్సా జయంతి వేడుకలను శనివారం నిర్వహించారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

సీపీఎస్ రద్దు కోరుతూ ర్యాలీ

గజ్వేల్: సీపీఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 28న నిర్వహించనున్న నిరసన ర్యాలీని విజయవంతం చేయాలని టీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రాంచంద్రం పిలుపునిచ్చారు. ఆయన శనివారం కార్యక్రమాల వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. కార్యక్రమంలో టీటీఎఫ్ జిల్లా కార్యదర్శి జోగు శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, మండలాధ్యక్షుడు పాపిరెడ్డి, దౌల్తాబాద్, రాయపోల్, వర్గల్, మర్కుక్ మండలాల అధ్యక్షులు పర్వతం నర్సయ్య, విద్యాసాగర్, అనిల్‌కుమార్, మల్లికార్జున్, రాజయ్య, నాయకులు సత్యనారాయణ, సత్తయ్య, కరుణాకర్, మధు సూధన్‌రావు, లోకేశ్, నాగరాజు, వెంకటేశం పాల్గొన్నారు.

మొక్కలు నాటిన ఎంపీడీవో

మర్కుక్: హరితాహారంలో భాగంగా మర్కుక్ మండల కేంద్రంలో ఎస్సీ కమ్యూనిటీ హాల్ వద్ద ఎంపీడీవో దిలీప్‌కుమార్ శనివారం మొక్కలు నాటి ట్రీగార్డులు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింలు, ఏపీవో సురేందర్, కార్యదర్శులు రాజలింగం, రాజగోపాల్, శృతి, శోభ, శాంతి, నీరజ, శ్రీనివాస్, నర్సింలు తదితరులున్నారు.

మట్టి గణపతిం భజే..



సంగారెడ్డిలోని చాణక్యపురికాలనీలో గణేశ్ ఉత్సవ కమిటీ ప్రెసిడెంట్ బస్వరాజ్ పాటిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహం



మెదక్‌లోని వీరహనుమాన్ కాలనీలో విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటైన విగ్రహం



ఆందోల్ మండలం రాల్పాడ్‌లో క్రౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహం



మెదక్‌లోని ఆటోనగర్‌లో మను ప్రజ్వల్ ఏర్పాటు చేసిన విగ్రహం



మెదక్ బ్రాహ్మణ వీధిలో సాయి సింధు ఏర్పాటు చేసిన విగ్రహం



చేగుంట మండలం పోతంశేట్‌పల్లిలో ఈఎస్ రెడ్డి ఆధ్వర్యంలో

వినాయక నవరాత్రోత్సవాలను పురస్కరించుకుని అంతటా గణేశుడి విగ్రహాలు ఏర్పాటయ్యాయి. వాడవాడల్లో గణనాథుడు విభిన్న రూపాల్లో కొలువయ్యాడు. అన్నిచోట్ల ఘనంగా పూజలు కొనసాగుతున్నాయి. ఈ సారి చాలా మంది ఇళ్లలో ప్లాస్టర్ ఆఫ్ పారిస్ (పీవోపీ) విగ్రహాల బదులు పర్యావరణ పరిరక్షణకు మట్టి ప్రతిమలను ఏర్పాటు చేశారు. అయితే మండపాల్లో మాత్రం పీవోపీ విగ్రహాలనే పెట్టారు. కొన్ని ప్రాంతాల్లో మండపాల్లో కూడా మట్టి విగ్రహాలను ఏర్పాటు చేయడం విశేషం.

- ఉమ్మడి జిల్లాలో వాడవాడల్లో కొలువైన విఘ్నేశ్వరుడు
- ఇళ్లల్లో మట్టి విగ్రహాలకే పూజలు
- వివిధ సంఘాల ఆధ్వర్యంలో రకరకాల ప్రతిమల ఏర్పాటు

దండాలయ్యా..


ఉండ్రాలయ్యా



జహీరాబాద్ నియోజకవర్గంలోని కుస్నూర్‌లో కరెన్సీ నోట్లతో అలంకరించిన గణేశుడి మండపం



మెదక్ జిల్లా కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో ఏర్పాటైన లంబోదరుడి విగ్రహం











మెదక్‌లో పంచముఖి గణేశ్ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటైన విగ్రహం, జహీరాబాద్‌లోని కేవీకేలో ఏర్పాటు చేసిన మట్టి, నవధాన్యాలతో తయారైన విగ్రహం, మెదక్ మండలం ర్యాలమడుగులో ఏర్పాటైన మట్టి వినాయకుడు, మెదక్ శివాజీ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహం











నారాయణఖేడ్‌లోని నెహ్రూనగర్‌లో, మార్వాడి గల్లీలో, నర్సాపూర్ సాయిబాబా ఆలయంలో, ఛత్రపతి యూత్ ఆధ్వర్యంలో, తూప్రాన్‌లోని బాపూజీ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాలు




సంగారెడ్డిలోని గంజిమైదానంలో వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహానికి పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి దంపతులు



సంగారెడ్డి పట్టణ శివారులోని వైకుంఠపురంలో ఏర్పాటు చేసిన ఆవుపేడ వినాయక విగ్రహ పూజల్లో పాల్గొన్న భక్తులు



సిద్దిపేటలోని దీకొండ మైసమ్మ దేవాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహం



గజ్వేల్ నగరపంచాయతీ పరిధిలోని సంగుపల్లిలో మహంకాళి కిషన్ గడ్డితో తయారు చేసిన 22అడుగుల చోటాభీమ్ ఆకృతిలోని ఏకదంతుడు



గజ్వేల్ శివాలయం వీధిలో గణపయ్యకు పూజలు నిర్వహిస్తున్న వైస్‌చైర్‌పర్సన్

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'


కరెంట్ అఫైర్స్



రామచంద్రారెడ్డి ఉప్పుల

జాతీయం

కొత్త నోట్ల విడుదల



గాంధీ సిరీస్‌కు చెందిన కొత్త 50 రూపాయల నీలం రంగు నోట్లను ఆర్‌బిఐ ఆగస్టు 18న విడుదల చేసింది. దీనిపై చారిత్రక నగరం హంపి రాతి రథం చిత్రాన్ని ముద్రించారు. రూ.200 నోటును కూడా ఆగస్టు 25న విడుదల చేసింది. 50 కోట్ల రూ.200 నోట్లను ముద్రించినట్లు ఆర్‌బిఐ ప్రకటించింది.

ట్రిపుల్ తలాక్ చెల్లదు

ట్రిపుల్ తలాక్ చెల్లదని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఈ విధానం రాజ్యాంగానికి, ఖురాన్ మూల సూత్రాలకు విరుద్ధంగా ఉందని వ్యాఖ్యానించింది. ఆగస్టు 22న సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. తలాక్‌పై సుప్రీంను ఆశ్రయించిన ఐదుగురు మహిళలు సాయరా బానో, ఇష్రత్ జహాన్, గుల్షన్ పర్వీన్, అఫ్రీన్ రెహ్మాన్, అతియా సబ్రీ. ముంబైకి చెందిన భారతీయ ముస్లిం మహిళా ఆందోళన్ సంస్థ ఆరో పిటిషనర్‌గా న్యాయ పోరాటంలో భాగస్వామి అయ్యారు. ఐదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం లోని న్యాయమూర్తులు సీజే జస్టిస్ ఖేహార్, జస్టిస్ నారిమన్, జస్టిస్ జోసెఫ్, జస్టిస్ లలిత్, జస్టిస్ నజీర్. ముమ్మారు తలాక్ అనేది మతపరమైన ఆచారమని, దాన్ని ఆరు నెలల పాటు నిలుపుదల చేసి, ప్రభుత్వం ఒక చట్టం చేయడం మేలని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహార్, జస్టిస్ ఎస్.అబ్దుల్ నజీర్‌లు తమ తీర్పులో అభిప్రాయపడ్డారు. మిగతావారు దీనితో ఏకీభవించలేదు. ముమ్మారు తలాక్ రాజ్యాంగ అతిక్రమణేనని వారు పేర్కొన్నారు. ఈ మేరకు 3-2 ఆధిక్యంతో సీజేఐ తీర్పు వెలువరించారు.

అంతర్జాతీయం

'బ్రిటన్ చైల్డ్ జీనియస్' రాహుల్

ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్తలు ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్‌లకు మించిన మేధస్సు కలిగినవాడిగా మన్ననలు పొందిన బ్రిటన్‌లోని భారత సంతతి బాలుడు(12) రాహుల్ దోషి బాల మేధావి కిరీటాన్ని దక్కించుకొన్నాడు. చానల్ 4 చైల్డ్ జీనియస్ పేరుతో నిర్వహించిన పోటీలో రాహుల్ విజేతగా నిలిచాడు. 9 ఏళ్ల రోనన్‌తో పోటీ పడి 10-4తో విజయం సాధించాడు.

చైనాలో వేగవంతమైన బుల్లెట్ రైలు



ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన బుల్లెట్ రైలును చైనా 2017 సెప్టెంబరు 21 నుంచి నడపనుంది. బీజింగ్ నుంచి వాణిజ్య రాజధాని షాంఘైకి 1250 కి.మీ. దూరాన్ని ఈ రైలు కేవలం నాలుగున్నర గంటల్లోనే చేరుకోగలదు. 'ఫక్సింగ్' పేరుతో ప్రవేశపెట్టనున్న ఈ బుల్లెట్ రైళ్లు గంటకు 350 కి.మీ. వేగంతో ప్రయాణించగలవు.

రాష్ట్రీయం

ఎలిమినేడులో వైమానిక పార్కు

తెలంగాణలో మూడో వైమానిక పార్కును రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎలిమినేడులో ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం ఆదిభట్ల, శంషాబాద్‌లలో ఉన్నాయి. కొత్తగా వైమానిక, రక్షణ పరికరాలు తయారీ పరిశ్రమల ఏర్పాటుకు మరికొన్ని సంస్థలు ముందుకొచ్చాయి. ఈ నేపథ్యంలో ఎలిమినేడులో మూడో పార్కు ఏర్పాటు చేయనుంది.

దేశంలోనే అతి పెద్ద ఎఫ్‌డిఐ

ఎస్సార్ ఆయిల్‌ను మాస్కోకు చెందిన చమురు దిగ్గజం రాస్‌నెస్ట్‌కు విక్రయించే ప్రక్రియ పూర్తి అయింది. ఎస్సార్‌కు ఈ విక్రయం వల్ల రూ.83850 కోట్లు లభించాయి. భారత్‌లోకి అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి ఇదే. రష్యా నుంచి ఏ దేశానికైనా వెళ్లిన భారీ పెట్టుబడి కూడా ఇదే.

పురస్కారం

జాతీయ క్రీడా అవార్డులు

కేంద్ర ప్రభుత్వం 2017 ఆగస్టు 22న జాతీయ క్రీడా అవార్డులను ప్రకటించింది. ఇద్దరికి ఖేల్ రత్న, 17 మందికి అర్జున, ముగ్గురిని ధ్యాన్‌చంద్, ఏడుగురిని ద్రోణాచార్య అవార్డులకు ఎంపిక చేసింది. ఆగస్టు 29న రాష్ట్రపతిభవన్‌లో జరిగే ప్రత్యేక కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఈ అవార్డులను క్రీడాకారులకు అందజేస్తారు.

రాజీవ్ ఖేల్‌రత్న..



దేశంలో అత్యున్నత క్రీడా పురస్కారం. ఈ అవార్డు కింద రూ.7.5 లక్షల నగదు ఇస్తారు. దేవేంద్ర ఝఝూరియా (పారా అథ్లెట్ - జావెలిన్ త్రో), సర్దార్‌సింగ్ - హాకీ

ద్రోణాచార్య...

కోచ్‌లకు ఇచ్చే అత్యున్నత పురస్కారం. ఈ అవార్డు కింద రూ. 5 లక్షల నగదు బహుమతి ఇస్తారు. ఆర్.గాంధీ (మరణానంతరం) - అథ్లెటిక్స్, హీరానంద్ కటారియా - కబడ్డీ, జిఎస్ఎస్‌వి ప్రసాద్ - బ్యాడ్మింటన్, బ్రిజ్‌భూషణ్ మొహంతి - బాక్సింగ్, పి.ఎ.రాఫెల్ - హాకీ, సంజయ్ చక్రోబర్తి - షూటింగ్, రోషన్ లాల్ - రెజ్లింగ్

అర్జున..

17 మందిని అర్జున అవార్డుకి ఎంపిక చేశారు. అవార్డు కింద రూ.5లక్షల నగదు అందిస్తారు. సురేఖ - ఆర్చరీ, ఖుష్‌బీర్ కౌర్ - అథ్లెటిక్స్, అరోకియా రాజీవ్ - అథ్లెటిక్స్, ప్రశాంతి సింగ్ - బాస్కెట్‌బాల్, లైష్రాం దేవేంద్రోసింగ్ - బాక్సింగ్, చటేశ్వర్ పూజరా - క్రికెట్, హర్మన్‌ప్రీత్ కౌర్ - క్రికెట్, ఓయినమ్ బెంబెందేవి - ఫుట్‌బాల్, ఎస్ఎస్‌పి చౌరాసియా - గోల్ఫ్, ఎస్‌వి సునీల్ - హాకీ, జస్వీర్‌సింగ్ - కబడ్డీ, ప్రకాశ్ - షూటింగ్, అమల్‌రాజ్ - టేబుల్ టెన్నిస్, సాకేత్ మైనేని - టెన్నిస్, సత్య వ్రత్ కడియన్ - రెజ్లింగ్, మరియప్పన్ తంగవేలు - పారా అథ్లెట్, వరుణ్ సింగ్ భాటి - పారా అథ్లెట్

ధ్యాన్‌చంద్..

క్రీడా రంగానికి విశేష సేవలు అందించినవారికి ఈ జీవిత సాఫల్య పురస్కారాన్ని బహూకరిస్తారు. ఈ అవార్డు కింద రూ.5 లక్షల నగదు అందజేస్తారు. భూపేంద్రసింగ్ - అథ్లెటిక్స్, సయ్యద్ షహీద్ హకీం - ఫుట్‌బాల్, సుమరాయ్ టెటె - హాకీ

కెసిఆర్‌కి 'గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్'



తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు ప్రతిష్ఠాత్మక గ్లోబల్ అగ్రికల్చర్ లీడర్‌షిప్- 2017 అవార్డుకు ఎంపిక య్యారు. తెలంగాణలో రైతులు, వ్యవసాయరంగం అభివృద్ధికి సీఎం తీసుకొంటున్న చర్యలు, రైతుల సంక్షేమానికి చేసిన విశేష సేవలకు ఈ అవార్డు దక్కింది. రైతులకు దాదాపు 17 వేల కోట్ల రుణాలు మాఫీ చేశారు. ఎరువుల కొనుగోలుకు ఎకరానికి ప్రతి పంట కాలానికి రూ.నాలుగు వేలు అందించడం వంటి నూతన పథకాలను ప్రవేశపెట్టారు. 2008లో 'ఇండియన్ కౌన్సెల్ ఆఫ్ ఫుడ్ అండ్ అగ్రికల్చర్' ఈ అవార్డును ఏర్పాటు చేసింది. 2009లో స్వామినాథన్, 2011లో శరద్‌పవార్, 2013లో రమణ్‌సింగ్, 2014లో ప్రకాశ్‌సింగ్ బాదల్, 2015లో అఖిలేష్ యాదవ్, 2016లో శివరాజ్‌సింగ్ చౌహాన్, రతన్ టాటాలకు ఈ అవార్డును అందించారు.

ఐఐసీటీ శాస్త్రవేత్తలకు 'నైనా సక్సేనా'

హైదరాబాద్‌కు చెందిన ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ సంస్థకు చెందిన శాస్త్ర వేత్తల బృందానికి ప్రతిష్ఠాత్మక నైనా సక్సేనా అవార్డు దక్కింది. సామాజిక సంక్షేమం, పారిశ్రామిక పురోగతి కోసం మెంబ్రేన్ టెక్నాలజీని వృద్ధి చేయడంలో చేసిన కృషికి ఖరగ్‌పూర్ ఐఐటీ 'నైనా సక్సేనా ఎక్స్‌లెన్స్ ఇన్ టెక్నాలజీ అవార్డు- 2017'ను అందజేసింది. కెమికల్ ఇంజనీరింగ్ విభాగం ముఖ్య శాస్త్రవేత్త శ్రీధర్ ఆధ్వర్యంలోని బృంద సభ్యులు పావని వాద్యా, సిద్ధార్థ మాలిక్, వైవిఎల్. రవికుమార్, గోవర్ధన్, చంద్రశేఖర్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఔషధ, ఉక్కు, వస్త్ర, పెట్రో కెమికల్ విభాగాల్లో అవసరమయ్యే ఎలక్ట్రోడయాలసిస్, నానోఫిల్ట్రేషన్ ప్లాంట్లను రూపొందించడంలో ఈ బృందం కీలకంగా వ్యవహరించింది. సామాజిక సంక్షేమంలో భాగంగా 14 అధునాతన ఆర్వో ప్లాంట్లను వీరు రూపొందించారు.

కపిలవాయి లింగమూర్తికి 'దేవులపల్లి'

దేవులపల్లి రామానుజరావు పురస్కారానికి ప్రముఖ కవి పండితుడు, పరిశోధకుడు కపిలవాయి లింగమూర్తి ఎంపికయ్యారు. రామానుజరావు శత జయంతిని పురస్కరించుకొని తెలంగాణ సారస్వత పరిషత్ ఈ అవార్డును అందిస్తోంది. పాలమూరు జిల్లాలో 1928లో జన్మించిన లింగమూర్తి కవితలు, గీతాలు, వచనాలు, శతకాలు, కావ్యాలు, నాటకాలు, స్థల చరిత్రలు, బాల సాహిత్యం వంటి అనేక ప్రక్రియల్లో శతాధిక గ్రంథాలు రచించారు.

స్వయం ఉపాధి

ఫైబర్ సిమెంట్ బోర్డులు



మైనంపాటి శ్రీనివాసరావు
బిజినెస్ కన్సల్టెంట్
సెల్: 9866119816

సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధితో వివిధ రంగాల్లో నూతన ఉత్పత్తుల ఆవిష్కారం సర్వ సాధారణమైంది. ఇదే కోవలో భవన నిర్మాణ రంగం కూడా విభిన్నమైన ఉత్పత్తులకు నాంది పలికింది. కృత్రిమ ఇసుక, కృత్రిమ కంకర, కృత్రిమ చెక్క బోర్డులు, యుపివిసి ద్వారబంధాలు, తలుపులు, ఎఎసి బ్లాకులు వంటి అనేక రకాలు తరాల నాటి సంప్రదాయ ఉత్పత్తులకు ప్రత్యామ్నాయాలుగా వాడుకలోకి వచ్చాయి. అలాగే ప్రస్తుతం నిర్మాణ రంగంలో పర్యావరణానికి అనుకూలంగా ఉండే ఫైబర్ సిమెంట్ బోర్డులు వచ్చి చేరాయి.

ఫైబర్ సిమెంట్ బోర్డులు: పోర్టులాండ్ సిమెంట్, ఫ్లైయాష్, రంపపు మిల్లు పొట్టు/ చెక్కపొడి, ఉడ్ పల్ప్, సిలికా / క్వార్ట్జ్ పొడి, ఇసుక, కొన్ని రసాయనాలను నిర్ణీత నిష్పత్తిలో బాగా కలిపి 4, 6, 8, 10, 12, 14, 16 మిల్లీ మీటర్ల మందంతో బోర్డులు తయారు చేస్తారు. వీటిని నునుపుగా ఉండేలా



వివిధ డిజైన్లలో సిమెంటు రంగు/ ఇతర రంగుల్లో కూడా తయారు చేస్తున్నారు. సాధారణంగా ఈ బోర్డులు 122 సెం.మీ. వెడల్పు, 244 సెం.మీ. పొడవుతో ఉంటాయి. అవసరాన్ని బట్టి పొడవు / వెడల్పులను మార్చుకోవచ్చు.

లక్షణాలు: ● నీటిని పీల్చుకొనే లక్షణం తక్కువగా ఉంటుంది. త్వరగా ఎండుతుంది. ● మంటలను తట్టుకొనే లక్షణాలు ఉంటాయి. ● పర్యావరణానికి హాని చేకూర్చే ఆస్‌బెస్టాస్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. ● ధృఢంగా ఉండి దీర్ఘకాలం మన్నికతో ఉంటాయి. ● మేకులు కొట్టడానికి, సిమెంట్‌తో అతికించడానికి అనుకూలంగా ఉంటాయి. ● వాతావరణ పరిస్థితులను తట్టుకొని నిలబడతాయి. ● శబ్దాన్ని, వేడిని ప్రసరించవు. అంటే ఇన్సులేటర్‌గా పనిచేస్తాయి. దీని వల్ల భవన విద్యుత్ ఆదా అవుతుంది. ● వీటి అమరిక వల్ల భవనం లోపలి, బయటి భాగాలు అందంగా, రిచ్‌గా కనిపిస్తాయి.

వినియోగం: ● ఫైబర్ సిమెంట్ బోర్డులను భవనం లోపలి భాగాల్లో ప్లై ఉడ్‌కు ప్రత్యామ్నాయంగా వినియోగించవచ్చు. అరల విభజనకు వాడవచ్చు. ● కిచెన్, బాత్ రూమ్స్‌లో టేబుల్ టాప్‌గా వాడవచ్చు. ● గోడల ప్లాస్టరింగ్‌కు బదులు వీటిని అమర్చడం ద్వారా భవన లోపలి భాగాలను అందంగా మార్చవచ్చు ● నేలమీద టైల్స్ వేయడానికి ముందు ఈ బోర్డులను పరచి వాటిపై ఉడెన్ టైల్స్, సిరామిక్ టైల్స్ అతికించవచ్చు. ● వాణిజ్య ప్రదేశాల్లో తక్కువ మందం పార్టిషన్స్ కోసం ఇనుప లేదా చెక్క చట్రాల్లో ఈ బోర్డులను బిగించి తక్కువ ఖర్చుతో కేబిన్స్ ఏర్పరచవచ్చు. ● రూఫ్ సీలింగ్ కోసం వీటిని వాడవచ్చు ● భవనం లోపలి గోడలకు సగం వరకు లేదా మొత్తంగా వీటిని అంటించవచ్చు. ● ప్రి ఫ్యాబ్రికేటెడ్ గృహాల నిర్మాణంలో విస్తృతంగా వాడవచ్చు. ● భవనం బయటి గోడలకు వీటిని అతికించడం ద్వారా గోడలను వాతావరణ ప్రభావ మార్పుల నుంచి రక్షించడమే కాకుండా ఆకర్షణీయంగా కనిపించేలా ఉంచవచ్చు. ● అన్ని రకాల భవన నిర్మాణాల్లో అంటే నివాస గృహాలు, కార్యాలయాలు, వాణిజ్య భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, హోటళ్లు, వంటి అన్ని రకాల భవన నిర్మాణాలకు ఈ బోర్డులను వినియోగించవచ్చు.

యంత్ర పరికరాలు: ఆటోమేటిక్ ఫైబర్ సిమెంట్ బోర్డ్ ప్రొడక్షన్ ప్లాంట్, బోర్డ్ కటింగ్ పరికరాలు, లిఫ్టింగ్ యంత్రాలు, ఇతర పరికరాలు

ముడి పదార్థాలు

● పోర్టులాండ్ సిమెంట్ ● ఫ్లైయాష్ ● రంపపు పొట్టు ● ఇసక ● సిలికా పొడి ● రసాయనాలు

తయారీ: నిర్ణీత నిష్పత్తిలో ముడి పదార్థాలను నీటితో కలిపి జావగా తయారుచేసి మౌల్డ్‌లో వేసి బోర్డులను తయారు చేస్తారు. తరవాత వీటిని ఆటో క్లేవ్‌లో ఉంచి స్టీమ్ ద్వారా తేమ తొలగిస్తారు. గోదాములో భద్రపరచి మార్కెట్‌కు తరలిస్తారు.

మార్కెటింగ్: ఈ బోర్డులను ప్రధానంగా భవన నిర్మాణంలో మాత్రమే కాకుండా గృహ, పారిశ్రామిక, వాణిజ్య, ప్రభుత్వ, ప్రైవేటు రంగాల్లోని నిర్మాణదారులకు వీటిని మార్కెట్ చేయాల్సి ఉంటుంది. ఫ్యాక్టరీలు, గోదాములు, స్టోర్ కాంప్లెక్స్‌లు, హెల్త్ క్లబ్స్, సూపర్ మార్కెట్లు, మల్టీ ప్లెక్సులు, గృహ సముదాయాలకు వీటిని విస్తృతంగా వినియోగించవచ్చు. కాబట్టి భవన నిర్మాణదారులు, కాంట్రాక్టర్లును టార్గెట్ చేసి డైరెక్ట్ మార్కెటింగ్ పద్ధతిలో అమ్మకాలు జరుపుకోవాల్సి ఉంటుంది.

పరిశ్రమ వివరాలు:

ఉత్పత్తి సామర్థ్యం: రోజుకు 2,000 బోర్డులు(122 244 సెం.మీ)


పరిశ్రమ వ్యయం: రూ.650 లక్షలు(రూ.6.50 కోట్లు)

What is the total number of...

QUANTITATIVE APTITUDE

Direction (1-5): Study the following bar graph and table carefully and answer the given question.

Bar graph shows the number of employees working in YES & YES Publication in different departments and table shows the ratio between male and female employees



Departments	Male	Female
Content	7	18
Typing	2	3
Account	7	8
Production	2	3
Selling	19	6
HR	4	8

1. What is the total number of males working in all the departments together?
(1) 755 (2) 925 (3) 988 (4) 784 (5) None of these

2. What is the number of females working in the HR department?
(1) 458 (2) 428 (3) 436 (4) 400 (5) None of these

3. What is ratio between the total number of males working in the Production department and Selling department?
(1) 8 : 19 (2) 18:7 (3) 14 : 15 (4) 17:8
(5) None of these

4. In which department is the lowest number of Females working?
(1) Content (2) Production (3) HR
(4) Account (5) None of these

5. What is the total number of employees from all the departments together in YES & YES Publication?
(1) 1500 (2) 1575 (3) 1525 (4) 1625
(5) None of these

6. A man borrows ₹ 3000 at rate of 10% compounded annually. At the end of each year, he pays back ₹ 1000. How much amount should be pay at the end of the 3rd year to clear all his dues?
(1) ₹1583 (2) ₹1789 (3) ₹1600 (4) ₹1683
(5) None of these

7. How many 4 letter words with or without meaning can be formed out of the letters of the word, 'LOGARITHMS', if repetition of letters is not allowed?
(1) 40 (2) 400 (3) 5040 (4) 2520
(5) None of the above

8. In a lottery, there are 10 prizes and 25 blanks. A lottery is drawn at random. What is the probability of getting a prize?
